Regd No M 1 8

వంపుటం 48 సంచిక 350

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

సోమవారం 26-3-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

అన్ని శుభదినములలో బహూకరించుటకు

క్రొత్తది! అనేక చిత్రములతో 128 పేజీలు ధర రు. 2.50 పోస్టుద్వారా రు. 3.35

లిఫ్‌కో శుభదిన ప్రేమకానుక

LIFCO, Madras-17; M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatarama & Co., Vijayawada & Branches; and Higginbothams, Mt. Rd., Madras-2 & Rly. Stalls.

'రాష్ట్రమంత్రివర్గంలో శ్రీ సంజీవయ్య చేరవచ్చు'

శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం: రాయబారాలు నడుస్తున్నట్లు వెల్లడి

హరిజననాయకుడనిగాక, మాజీముఖ్యమంత్రి అనే భావంతోనే ఆహ్వానించానని జవాబు

హైదరాబాదు, మార్చి 25

శ్రీ సంజీవయ్య మంత్రివర్గములో చేరుతారనే నేను ఇప్పటికీ ఆశిస్తున్నాననీ, ఈ సందర్భములో ఉభయులకు మిత్రులైన వారు రాయబారాలు జరుపుతున్నారని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ పత్రికా విలేఖరుల సమావేశములో చెప్పుకొచ్చారు.

అందుకనే ఇంకా ద్వారము తెరచేవున్నదనికూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఇదివరకు తాము ఈ విషయము మాట్లాడినప్పుడు సంజీవయ్యగారు చేరకపోతే ఆ స్థానమును ఒక హరిజనుని పేస్తామని మంత్రిగా అని అన్నారే అని ప్రశ్నించగా ముఖ్యమంత్రి ఇలా అన్నారు: 'ప్రతి మంత్రివర్గములో సమాజంలో ప్రతి రాష్ట్రంలో ఒక హరిజనుడు వుంటాడు. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే గాదు. సంజీవయ్యను మంత్రివర్గములోకి రమ్మంటే ముఖ్యపదవి నిర్వహించిన వ్యక్తిగానేగాని శేషలను హరిజనుడైనందువలనే కాదు. ఆయన మంత్రివర్గంలో చేరుతాడనే ఆశిస్తున్నాను.

ఆయనచేరే మాటను ఏమైనా కూలించారా అనగా 'పుత్రరమువలే మారవచేసే ఈ పాటికి ప్రమాణస్వీకారమే అయిపోయేది అది జరగలేదు.'

మరి ఈ విషయమై ఎవరైనా ప్రయత్నము చేస్తున్నారా అనగా ఉభయులకు మిత్రులైనవారు కొందరు తిరుగుతున్నారని, వారు సమాజములో విభేదాలు పర్దుబాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి. విభేదాలు పెరగాలని వాటివల్ల లాభపడాలని ఆశించేవారు కొందరు వుండవచ్చునాని తాము విభేదాలు క్రమముగా పర్దుబాటు అయి రాష్ట్రము ఏకోన్ముఖముగా పనిచేయగలదని ఆశిస్తున్నామన్నారు.

ఇక్కడ మంత్రివర్గము పెద్దదిగా లేదా అని అడగ్గా, దేమ అల్లా భావించడము లేదు. ఇది అంత పెద్దదికాదు. అంత చిన్నదీ కాదు. సమముగా వున్నది" అన్నారు.

విశాల మంత్రివర్గం

విశాల ప్రాతిపదికపై మంత్రివర్గాలు తమకు గిట్టలేదని ప్రధానమంత్రి అన్నారు గనుక ఇక వీటికి కాస్త్యతిక్రమ కేంద్ర పార్లమెంటరీలోకు వాటు స్వీకరిస్తారా అనగా 'మంత్రివర్గాలు విస్తరించాయినవిగా. ఇక చేసేది ఏముంది వున్నవాళ్ళను తీసివేయడానికి లేదు. పెద్ద మంత్రివర్గము ఎందుకు చేయవలసి వచ్చిందో శ్రీ చవన్ ఇవాళ చక్కగా సమర్థించారు."

మరి రెండు వర్గాలనేవి వున్నప్పుడు ఆరెంటికీ సరియైన ప్రాతినిధ్యము రావాలంటే విశాల ప్రాతిపదికపై మంత్రివర్గ నిర్మాణము అనేదానిలో తమ భావము అని ప్రధానమంత్రి చెప్పినమాటను జ్ఞాపకము చేయగా 'అవును అంతే' అన్నారు. ఒకవర్గము గట్టిగా ఏర్పడి దానిని నిర్బంధము చేయగూడదనేదే దీని తాత్పర్యము అని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రిపదవులతో అందరిని తృప్తిపరచలేమని మంత్రిపదవులు రానివారు మళ్లా ఒకవర్గముగా ఏర్పడి పనిచేసే ప్రమాదము లేకపోలేదని మంత్రివర్గపక్షములోనే కొందరు ఒక వర్గముగాచేరే ప్రమాదము లేకపోలేదని మళ్లీ ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులుచెప్పారు.

ఉపమంత్రులు

ఉపమంత్రులను నేర్పాలా అనగా ఇంకా ఆలోచించలేదనీ కొంతకాలము పోయాక శీఘ్రముగ ఇవ్వవలసినవనవయినవారు ఎవరైనా వుంటే ఆ విషయాన్ని పరిశీలించడము సాధ్యపడవచ్చని అన్నారు.

ఇప్పుడు వుంటే సహాయమంత్రులు అన్ని విధాలా మంచివారు కనుక వీరికి కొందరు కొత్తవారికి పదవులు ఇవ్వడానికి వీలుకలదు గనుక ఈ విషయం మంత్రులను ఏర్పాటు చేశామని అన్నారు. వ్యవసాయశాఖను ఒక సహాయమంత్రికి ఇవ్వడంవల్ల ఆ శాఖ ప్రాధాన్యాన్ని తగ్గించినట్లు కాదా అనగా కాదని, ఆయన మంత్రివర్గ సమావేశానికి హాజరైనప్పుడే ఆ శాఖకు సంబంధించిన నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ఆ శాఖపైన ఆ మంత్రికి సంపూర్ణమైన అధికారము వుంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

నదీజలాల తగాదా

నదీజలాల, తిరువులో ఇచ్చి పుచ్చుకొనే ధోరణిని ప్రదర్శించి, ఎవరికీ నష్టము లేకుండా అందరికీ తృప్తికరమైన విధముగా ఈ సమస్యను పరిష్కారము చేసుకోవాలనేదే తమ అభిప్రాయమనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు పునరుద్ఘాటించారు.

అందరికీ తృప్తి అవడము ఎప్పటికైనా సాధ్యమా అని అడగ్గా 'సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అందరికీ తృప్తికరముగా వుండదని విలైనంతవరకు పర్దుబాటు చేసుకోవడమే తమ ముఖ్యోద్దేశ్యము అని అన్నారు ఏ ప్రాతిపదికపై రాజీ సాధ్యమనేది తాము వివరముగా ఆలోచించలేదని, ఈ విషయంలో వ్యాయమూర్తికి తిగవాను పంపించకుండానే పరిష్కారము సమాలోచనద్వారా సాధించవచ్చునని తాము నమ్ముచున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

ఏది ఏమైనా శ్రీశైలం, పోచంపాడు ప్రాజక్టులు రెండూ పంటకివని ప్రారంభించి కొనడమే తమ అభిమతమన్నారు.

నదీజలాల తగాదా అనంతముగా కొనసాగడము ఆంధ్రప్రదేశ్ కే గాక జాతికి క్షేమకరము గాదని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

కొత్తగూడెంగనుల ఆధిపత్యం

కొత్తగూడెం బొగ్గుగనులలో కేంద్ర ఆధిపత్యమునకు తాము వ్యతిరేకమని ప్రయత్నపెటుఆసామీలకేంద్రము 20కోట్ల రూపాయలు ఋణము ఇవ్వగా లేదని ఒక రాష్ట్రప్రభుత్వము లాభపాటిగా నిర్వహిస్తున్న పరిశ్రమకు జాలుగాదు కోట్లు అప్పు ఇవ్వడానికి అభ్యంతరము లేదుకు వుండాలని ముఖ్యమంత్రి అన్నారు. పూర్వమంత్రివర్గము ఈ విషయమై ఖచ్చితమైన నిర్ణయము చేయకుండావుంటే తాము ఈ గనులను రాష్ట్రాధ్యక్షులు లో పంచదలచుకున్నామన్నారు

కృష్ణాగోదావరి నదీజలాలకు సంబంధించిన అయిదురాష్ట్రాల అవసరాలకు పరిపడ్డ నీరు లేదనుకుంటున్నప్పుడు మద్రాసుకు ఇవ్వడానికి నీరు ఎక్కడ మిగులుతుందో చెప్పలేమని ముఖ్యమంత్రి మరో ప్రశ్నకు బదులు ఇచ్చారు

వాళ్లు తమ విజ్ఞప్తిలో ఏమి చెప్పినదీ తమకు తెలియదనీ, బహుశా మద్రాసు నగరానికి మంచినీటి అవసరాన్ని గూర్చి చెప్పివుండవచ్చని అన్నారు. ఆ పలు మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్రలకు నీరు చాలదనుకుంటుంటే మద్రాసులో పొగుకు మిగులుతుందని తాము అనుకోడము లేదని అన్నారు. శ్రీ వెంకట కృష్ణయ్యగారి ఇచ్చిన వినతిపత్రము ఎక్కడనీరు మిగులవుందో తేలిందన్నారు. డా॥ కె యల్. రావుగారి నిన్న ఈ నదీజల ప్రాజెక్టులగూర్చి సమాలోచనలు చేశామని ఆయన పలహా సంప్రదింపులు ఎప్పుడూ వుంటూ యున్నారు

కొత్త పచివాలయ భవనాల నిర్మాణముగూర్చి ఇంకా తాము పరిశీలించవలసివుంటుందని ప్రతివిడు పదిలక్షలు ఆదా క్రింద పోయడమనుకన్న ఒక పెద్ద భవనము అవసరమని అన్నారు అయితే ఈ విషయంలో మంచిచెడ్డలన్నీ ఆలోచించి పూర్వమం తివర్గము ఏదైనా నిర్ణయము చేసివుంటే తాము మార్చకపోయిన అవసరము ఇందులోగాని మరే విషయములోగాని వుండదు అన్నారు

బాగార్జునసాగర్ ప్రాజక్టుకు కేంద్ర నిర్వహణకు అప్పగిస్తారా అని అడగా ప్రాజక్టు నిర్మాణము పూర్తిగా అప్పగించేదని ఇప్పుడా సంగతి అవసరపడనిదని అన్నారు, అయితే బాగార్జునసాగర్ రెండోదశ అనేది లేదని రెండుమండల కోట్లు ఒక ప్రాజక్టువుంటే అందులో కొంతభాగము ముందు, కొంతభాగము తరువాత పొలధిందృష్ట్యా ఖర్చుచేయటాయిస్తూ వుంటామన్నారు.

కొత్తగూడెము నుంచి విశాఖపట్నం రైలుమార్గము వేస్తే విశాలమైన మన్యప్రాంతములోని సంపదను సద్వినియోగము చేసుకోవడే అవకాశము వస్తుందని విశాఖకు కూడా వృద్ధి అవుతుందని అన్నారు.

సాధారణ ఎన్నికలలో ఓడిపోయిన మంత్రులనుగాని మరెవరినిగాని పరోక్షఎన్నికల ద్వారా ఎగువసభలకు తీసుకోమని అయితే ఉప ఎన్నికలలోగాని, స్థానిక సంస్థల, పట్టభద్రుల నియోజకవర్గాలద్వారా ఎన్నుకొనే అవకాశము ఇవ్వవచ్చునని అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలేదీ లేవు ఒకటవ తేదీన సమావేశమయ్యే కార్యవర్గము నిర్ణయించవచ్చని అందులోనే ప్రస్తుత అధ్యక్షులు రాజీనామా ఇచ్చినా ఇవ్వవచ్చునని మరో ప్రశ్నకు సమాధానముగా చెప్పారు. శ్రీ పళ్లంరాజు అధ్యక్షుడవుగా స్వీకరించి పామరస్థానికి కృషిచేసి ఎన్నికలలో మంచి విజయాన్ని తెచ్చిపెట్టారని, వారు మంత్రిపదవినుంచి రాజీనామాఇచ్చి, ఈ కృషిచేశారని, తిరిగి వారు మంత్రిపదవిలో చేరడము 40 ఏండ్లు కాంగ్రెసులో వారుచేసిన కృషికి పండిన అనుభవానికి పేరకు తగిన మర్యాద అని అన్నారు.

కొత్తగా స్వతంత్రులను కాంగ్రెసు పక్షంలో చేర్చుకుంటారా అనగా కాంగ్రెసుకు దరఖాస్తు పెట్టకపోతే తిరువాత చూస్తామని ఇప్పుడే తొందరలేదని మధ్యప్రదేశ్, రాజస్థాన్ లో చేర్చుకున్నారని కొంతకాలం వారు ఎల్లా పని చేస్తారో చూస్తామని అన్నారు.

పక్షిక్షలవారిని తమ పరిపాలనలో తిప్పలుపుంటే బహిరంగముగా విమర్శించవచ్చునని, అసమంజసమైన విమర్శలు, అనుచితమైన వ్యక్తిగత విమర్శలు చేయవద్దని మనవి చేస్తున్నామన్నారు.



ఉపనిషత్తులను పర్షియన్, భాషలోకి అనువదించిన శ్రీ జలైనైని ఆ అనువాద గ్రంథం ప్రతిని మార్చి 19వ ఢిల్లీలో ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు బహూకరించారు

రవాణా, విద్యుచ్ఛక్తి అభివృద్ధిపైన ప్రభుత్వరంగం కేంద్రీకరించాలి

భారత వ్యాపార, పరిశ్రమ ప్రతినిధుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 25

పారిశ్రామికాభివృద్ధికి ఆధారభూతములైన రవాణా, విద్యుచ్ఛక్తిలాంటివాటిని అభివృద్ధిపరచడంపై ప్రభుత్వరంగం దృష్టిని కేంద్రీకరించాలని భారత వ్యాపార, పరిశ్రమల ప్రతినిధులు నేడిక్కడ కోరారు.

భారత వాణిజ్య పరిశ్రమల సంస్థల సమాఖ్య వార్షిక సమావేశంలో మాట్లాడుతూ, పారిశ్రామికాభివృద్ధికి కలిగే ఆటంకాలను, ఆలస్యాలను తొలగించేందుకు పరిపాలనా యంత్రాంగాన్ని, పద్ధతులను క్రమపద్ధతిలో వుంచాలని ప్రతినిధులు కోరారు.

క్రింది సిఫార్సులు చేయబడిన ఆర్థిక విధాన తీర్మానాన్ని నేడు ఉదయం జరిగిన సమావేశము ఏకగ్రీవంగా ఆమోదించింది.

సిఫార్సులు: (1) ఆయా పనుల అమలు పరిచే పద్ధతులలో వచ్చే యిబ్బందులను తొలగించడానికి, సత్వర నిర్ణయాలు తీసుకోడానికి, పరిశ్రమల విస్తరణాభివృద్ధులకు చాలా అవకాశముందని అదనపు బాధ్యతలను వహించడానికి వ్యాపారులు సిద్ధంగా వున్నారనే అభిప్రాయంతో విధానాలను సమన్వయపరచేందుకు పరిపాలనా యంత్రాంగం వివిధ స్థాయిలలో క్రమపద్ధతిలో వుండవలాలి.

(2) రైల్వే రవాణా సౌకర్యము, విద్యుచ్ఛక్తి, పెట్రోల్సు, టెలిగ్రాము లాంటి సర్వీసులను అభివృద్ధి పరచడంపై ప్రభుత్వం దృష్టిని పూర్తిగా కేంద్రీకరించాలి. (3) ముడి పదార్థాలు, వివిధ పరిశ్రమల విడిభాగాల ఉత్పత్తికి దోహదంచేసే యంత్రాలను, యంత్ర పరికరాల దిగుమతికి ఎక్కువమొత్తం కేటాయింపు చేయాలి. (4) పరిశ్రమల స్థాపనకు అవసరమయ్యే యంత్రాలు యంత్ర పరికరాలు వగైరా ఉత్పత్తి ద్వారా మార్కెటింగు చేశేటట్లు, శీఘ్రముగా పారిశ్రామికాభివృద్ధి పాధ్యమగునట్లు, యంత్రాలు వగైరాల ఉత్పత్తికి సాధ్యమైనంతవరకు ప్రోత్సాహమివ్వాలి. (5) పరిశ్రమల్లో ఉత్పత్తి ఖర్చు విపరీతంగా పెరగడాన్ని అరికట్టేందుకు పారిశ్రామికోత్పత్తికి వ్యవసాయోత్పత్తికి సాధ్యమైనంతవరకు ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి. (6) ఎగుమతుల అభివృద్ధి విషయంలో పూర్తిగా ప్రోత్సాహ మివ్వవలసిన అవసరాన్ని గుర్తించాలి. (7) పరిపాలనా పద్ధతులు వ్యాపార సంస్థలు ఉన్నతస్థాయిలో పరస్పరం సంప్రదించి, అనుభవ అభిప్రాయాలను తెల్పుకునేందుకు తగిన కేంద్రప్రభుత్వ యంత్రాంగము అవశ్యితమూడా వున్నది.

తీర్మానాన్ని శ్రీ తులసీదాస్ కిలచంద్ ప్రతిపాదించారు. బొగ్గు, విద్యుచ్ఛక్తి కొరతలవల్లను, రైల్వే రవాణా లోని యిబ్బందులవల్లను అభివృద్ధిగతి మందగించి అర్థికవ్యవస్థ దెబ్బతింటోందని తీర్మానంలో ఆందోళన వెలిబుచ్చారు.

శ్రీ కిలచంద్ మాట్లాడుతూ, ప్రాజెక్టుల అమలుకు అడ్డురానివిగా కంట్రోళ్లు, నిబంధనలు, వుండాలని, పైపైటు రంగంలో గుత్తాధికార మనేదేలేదని ప్రభుత్వరంగంలోనే అది వుందని అన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. డి. సాలున్కి తీర్మానాన్ని బలపరుస్తూ, పరిశ్రమలు ఎదుర్కొంటున్న బొగ్గు, విద్యుచ్ఛక్తి కొరతలాంటి కొన్నిలో పాలు వున్నవని, తృతీయ ప్రణాళిక ప్రాథమికలక్ష్యాలతో వ్యాపార వర్గంవారు పూర్తిగా ఏకీభవిస్తున్నారని, ప్రభుత్వంపై లోపాలను సవరించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థికాభివృద్ధి కుంటుపడకుండా చూచేందుకు పరిపాలనా యంత్రాంగము సామర్థ్యంతో, శీఘ్రంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

విదేశీ సహకారం విషయంలో నిర్ణీతకాలం ఒక విధానాన్నే అనుసరించాలని శ్రీ ఎస్. జానకిరామ్ (మద్రాసు) అన్నారు. కాంగ్రెసులోని కమ్యూనిస్టేతరులను బలపరచడం వ్యాపారుల విధి అని శ్రీ రామకృష్ణ (బొంబాయి) బజాజ్ అన్నారు.

అహమ్మదాబాద్, మార్చి 24: గుజరాత్ లోని వివిధ ప్రాంతాలలో హోలీ పండుగ సందర్భంగా జరిగిన సంఘర్షణలలో 10 మంది మరణించారు. 28 మంది గాయపడ్డారు.

భారతలో ఫ్రెంచివలసల బదిలీ ఒప్పందం ధృవీకరణ

ఫ్రెంచి పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన

పాండిచ్చేరి, మార్చి 25: భారత దేశంలో తమ పూర్వపు వలసలైన పాండిచ్చేరి మాహే కరైకాల్ మొదలైనవి వదలుకుంటూ 1956 లో భారత ప్రభుత్వంతో చేసుకున్న సంధి ఒడంబడికకు ధృవీకరణ పొందే నిమిత్తం ఫ్రెంచి ప్రభుత్వం పార్లమెంటులో బిల్లుప్రతిపాదించిందనీ వచ్చేనెల ఫ్రెంచి భారత పార్లమెంటు సమావేశంలో ఇది చర్చకు వస్తుందనీ, పాండిచ్చేరి చీఫ్ కమిషనర్ నిన్న రాష్ట్రశాసనసభ సమావేశం ప్రారంభిస్తూ వెల్లడించారు.

ప్రతిపక్ష సభ్యులలో ఒకరు మినహా తతిమ్మా అందరూ హాజరైనారు. ఫ్రెంచి ప్రభుత్వం, భారత్‌తో తమ వలసలకు న్యాయశాస్త్ర రీత్యా కూడా బదిలీ చేయడంలో అతిగా ఆలస్యం చేస్తున్నందుకు క్రితం నాటి రాష్ట్ర శాసనసభ ప్రారంభోత్సవానికి కేపిల్స్ ఫ్రంట్ ప్రతిపక్షంలోని మొత్తం 12 మంది సభ్యులు (కమ్యూనిస్టు ప్రాబల్యం గల పక్షం) గైర్ హాజరైనారు

'నిటారుగా నడవాలి' బాలికలకు ప్రధాని సలహా

న్యూఢిల్లీ, మార్చి 24 "ఆడపిల్లలు ధీరులుగా నడవాలి. నిటారుగా జీవనాదారు పృథులాలు పుంజాలి" అని ఆడపిల్లలకు ప్రధాని శ్రీ నెహ్రూ నేడు హితవు చెప్పారు. స్థానిక క్వీన్ మేరీ పాఠశాల పరోక్షోత్సవంలో ప్రసంగిస్తూ "చురుకుగా ధీరుగా ఆడపిల్లలు ఎదగాలని" ఆయన అన్నారు. వెంటనే నవ్వుల మధ్య ఆయన తన సలహా ని "నిటారుగా జీవనాదారు చెట్లలా అంటే పొడవుగా ఆ చెట్లం జేసి ఎదగమని కాదుసుమా" అని హెచ్చరించారు కూడా.

జకీర్ హుస్సేన్‌కు ఉపరాష్ట్రపతి పదవి

శ్రీ అనంతశయనం బీహార్ గవర్నర్ అయ్యే అవకాశం

లోక్‌సభ సభాపతిగా హుకుంసింగ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, మార్చి 25:

కేంద్ర నూతనమంత్రివర్గంలో అల్పసంఖ్యాకవర్గాలకు తగిన ప్రాతినిధ్య మివ్వబడుతుందని భావించబడుతోంది. భారత రాష్ట్రపతి అవుతున్న డా॥ రాధాకృష్ణన్ స్థానే బీహార్ గవర్నర్ శ్రీ జకీర్ హుస్సేన్ ఉపరాష్ట్రపతిగా నియమితులవుతారని లాబీవర్గాలవారు చెబుతున్నారు.

మరో ముస్లిం మంత్రి చాగ్లా ఇంగ్లండులో భారత హైకమీషనర్‌గా నియమితులు కాబోతున్నారని, కైస్పవులైన శ్రీమతి వయొలెట్ అల్వా రాజ్యసభ ఉపాధ్యక్షు పదవికి ఎంచుకోబడుతున్నారని లాబీవర్గాల వారు అనుకుంటున్నారు. లోక్‌సభ ఉపసభాపతి సర్దార్ హుకుమ్ సింగ్‌ను లోక్‌సభ సభాపతిగాచేసే విషయం ఆలోచనలో వున్నట్టు, శ్రీ అనంతశయనం అయ్యంగార్ బీహార్ గవర్నర్ అవుతారనీ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా చెప్పారు. కేంద్ర కేబినెట్ మంత్రులు మజ్లరు శ్రీయుతులు కె. సి. రెడ్డి, డా. సుబ్బరాయన్, హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం గార్లను గవర్నర్లుగా నియమించే విషయమై ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. కేంద్ర మంత్రివర్గానికి సంబంధించినంతవరకు శ్రీయుతులు కృష్ణమాచారి మొరార్జీ దేశాయ్, లాల్ బహదూర్ శాస్త్రి, ఎన్. కె. పాటిల్ గార్లకు ప్రస్తుతమున్న పోర్టుఫోలియోలే నూతన మంత్రివర్గంలో కూడా వుంటవని తెలుస్తున్నది. కొత్తగా తీసుకొనబడే శ్రీ పదిన్ చౌధరీ న్యాయశాఖ శ్రీ టి. టి. కృష్ణమాచారికి ప్లానింగ్ శాఖ యివ్వబడుతవని పందాజీకి తిరిగి కార్మిక శాఖే వుంటుందని తెలుస్తున్నారు. రైల్వేశాఖ మంత్రిగా శ్రీ స్వరణ్ సింగ్ ఉక్కుశాఖ మంత్రిగా శ్రీ అశోక్ సేన్‌ను, మానవ వనరుల శాఖకు పూర్తి క్యాబినెట్ హోదా మంత్రిగా శ్రీ మాలవీయను ఎంచుకుంటున్నట్లు తెలుస్తున్నది. శ్రీ జగ్జీవన్‌రామ్ శ్రీ సి. సుబ్రహ్మణ్యం (మద్రాసు) గార్లు భవిష్యత్తులో గుర్తించి శ్రీ ఇబ్రహీం గవర్నరయితే మంత్రివర్గంలో ముస్లింలకు ఎలా ప్రాతినిధ్యము వుంటుందనే విషయమై వూహాగానాలు బయలుదేరినవి, వాణిజ్య పరిశ్రమలు రవాణా సమాచారాలు, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖలకు క్యాబినెట్ హోదా మంత్రులున్నారు. విద్య, ఆరోగ్యము, బ్రాడ్‌కాస్టింగ్ వర్క్సు శాఖలకు స్టేట్ హోదా మంత్రులున్నారు ఈ వారాంతానికి కేంద్ర మంత్రివర్గం పూర్తి వివరాలు తెలుస్తవి

"అదేవిటండి-నే చెప్పుడూ మీకు వైద్యం చేసినట్టు గుర్తులేదే' 'నాకాక్కడనుకోండి-నా ప్రత్యర్థికి చేరుగదా-అందువల్లేకదా నా ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది-అంతా మీ వలన'

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం సేవ

వజ్రోత్సవములో ఆంధ్ర, ఉత్తరప్రదేశ్ గవర్నర్ల ప్రశంస

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ నచార్ నిన్న రాత్రి ఆంధ్ర సారస్వతభవన ప్రాంగణమున శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ వజ్రోత్సవాలను ప్రారంభిస్తూ గ్రంథాలయంద్వారా విజ్ఞానాభివృద్ధి ఎల్లా సాధించవచ్చునో ఈనిలయం రుజువు చేసిందని, శ్రీ కృష్ణదేవరాయభూపతి ఆంధ్ర సారస్వతపోషణకు చేసినసేవ గణనీయంతగిందని, ఆ మహనీయుని పేరును ఈ గ్రంథాలయము సార్థకము చేసిందనీ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ గవర్నరు డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ తెలంగాణా జాతీయ విజ్ఞానానికి రాజకీయ చైతన్యానికి భాషానిలయం చేసినసేవను ప్రస్తుతించారు.

భాషానిలయం కార్యదర్శి శ్రీ పోకూరి సూరి సాంబశివరావు తెలంగాణా ప్రజానీకానికి శ్రీకృష్ణదేవరాయ భాషానిలయం చేసినసేవ గురించి తగిందనిఅట్టి సంస్థ వజ్రోత్సవాలకు ఇచ్చిన రాజ్యపాలకులు రావడము సంతోషకరమని ఉత్తరప్రదేశ్ రాజ్యపాలకులైన డా॥ రామకృష్ణారావు పక్షకు అధ్యక్షత

[2-వ పేజీ చూడుడు]

స్వీయ ప్రతిభపై మాజీ మంత్రుల విశ్వాసం

ఓడిన మంత్రుల విషయమై సంజీవరెడ్డి వ్యాఖ్య

హైదరాబాదు, మార్చి 25 కొందరు మాజీ మంత్రులు 'స్వీయప్రతిభ' విషయమై చాలా విశ్వాసముతో వున్న విషయము ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు వెల్లడించారు

నేటి ఉదయం పత్రికా విలేఖరుల సమావేశములో ఒక విలేఖరి 'నిన్న గాక మొన్న సాధారణ ఎన్నికలలో ఓడిపోయిన మంత్రులు మళ్లీ ఏదోవిధముగా ఉప ఎన్నికద్వారా రావడానికి ప్రయత్నించడము అనుచితముగాదా' అని ప్రశ్నించగా "అది మీ అభిప్రాయం గావచ్చు కాని ఆ ఓడిపోయినవారిని అడిగితే తాము ఎందుకు రాకూడదో కారణాలు చెప్పుతారు' అని ఛలోక్తిగా అన్నారు.

ఆగ్నేయ రైల్వేలో ప్రమాదం

ముగ్గురి మరణం: 5 గురికి గాయాలు

భోపాల్, మార్చి 25: ఆగ్నేయ రైల్వేలో బిలాస్‌పూర్‌కు మూడుమైళ్లదూరాన అమెరీదగ్గర లెవెల్ క్రాసింగ్ వద్ద ఇటుకరాళ్ల లారీ బిలాస్‌పూర్-ఇలడోరి ఎక్స్‌ప్రెస్‌తో ఢీకొన్నదనీ ఫలితముగా ఒక స్త్రీతో సహా ముగ్గురు మరణించారు. అయిదుగురు గాయపడ్డారు.



పంజాబ్ మాదిరి మధ్యతరగతి పరిశ్రమలే ఆంధ్రకు మేలు

"మనకు పారిశ్రామిక దృక్పథం" లేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయం

హైదరాబాదు, మార్చి 25: పంజాబ్ మాదిరిగా ఆంధ్రలో మధ్యతరగతి పరిశ్రమలు పెట్టుకోవాలని మనకు పారిశ్రామిక మన దృక్పథం లేదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న రాష్ట్ర శాసనసభలో, గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

ఎరువుల ఫాక్టరీ ప్రతిపాదనలు ఎలా పెట్టగలిగారనగా దీనిని ప్రభుత్వానికి లభించక తప్పదు మని నిరోధాయి ఇచ్చిన మనవాక్కు మేరకు అది సాధ్యపడుతుందనుకున్నాను. త్రయిలోటుగా ఇవ్వవలసిన తప్పు వారు కనిపించలేదు ప్రజలకు కోరలసింది ఎరువులు, ఇక మందుల కర్మాగారానికి శ్రీ కె. వి. రెడ్డి యీ నెల లేదా పునాదిరాయి వేస్తున్నారు ఇదికూడా రెండు మూడేళ్ళలో మందులు ఇవ్వగలదనుకుంటాను. భావి విద్యుత్ కర్మాగారానికి 600 ఎకరాల స్థలమును పుచ్చుకున్నారు పని జరుగుతోంది. మూడో ప్రణాళికలోనే దీని ఫలితాలను మనము చూడవచ్చు వార్తా పత్రిక శాసితము తయారుచేయడము సాధ్యముగాదని ప్రతిపక్షాలు చెప్పినందు వల్ల ఇప్పుడు నిజామాబాద్ లో మామూలు కాగితపు కర్మాగారము ఏర్పాటుకు పన్నాలు జరుగుతున్నవి, తెలుసులోను, ఇంగ్లీషులను ఆంధ్ర కెందుకు అయినా పారిశ్రామికముగా మనము మేమక పున్నామని వాగిరెడ్డి గారు అన్నారు. మనకన్న వెనుకబడిన వారు వున్నారు, విద్యార్థులు ధైర్యంగా వున్నారు శ్రీ వాగిరెడ్డి అభివృద్ధి పొందలేదు, కొందరు ఎన్నాళ్ళయినా అల్లాగే వుంటారు.

శ్రీ సుందరయ్య: కాదు ఢిల్లీలో కాంగ్రెసు కాంగ్రెసు అగ్రనాయకులుగా వున్నా భారతప్రభుత్వము ప్రకటించిన లేఖలు చూడలేదు.

ముఖ్యమంత్రి: 'నేను ప్రతిరాష్ట్రం కెళ్లి చూశాను. మనకన్న లీహరు, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వున్న ఉత్తరప్రదేశ్ ఇంకా వెనుకబడి వున్నాయి, పంజాబ్, మద్రాస్ బాగా వృద్ధి చెందాయి. ఉత్తరప్రదేశ్ లో పంచకార్ కర్మాగారాలు ఎక్కువ పంచదారకర్మాగారాలు వున్నాయి.

శ్రీ వాగిరెడ్డికి మన ప్రగతిక్రమము కనుకనే తప్పుడుపడ్డ దేమ చెప్పాను. వ్యాపకాయకముగా కూడా తగ్గించని అన్నాను.

ముఖ్యమంత్రి: నేను చూశాను ఆంధ్ర అంత వెనుకబడలేదు. పంజాబ్, మద్రాస్ కన్న వెనుకబడ్డాము, మనకు పారిశ్రామిక మనస్తత్వము లేదు. పంజాబ్ మాదిరిగా మధ్యతరగతి పరిశ్రమలు పెట్టుకోవాలి. తమధ్య రెండవప్రణాళికలోనే దేశములో పారిశ్రామిక దృక్పథము, పుష్కలము వచ్చినవి. ఆంధ్రదేశము వృద్ధిచేసుకోవడానికి మనము యత్నము చేసుకోవాలి. ఈ అయిదేళ్ళలో ఏమి సాధించినా అది చంకీరెడ్డి కాకాశేపోదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపొందినకొద్దీ ప్రతిష్ట కస్తాయి. భారతదేశ కీర్తి ప్రతిష్టలను మనము కాయకష్టుల కృషిచేత వృద్ధి పొందింపక దీక్ష వహించాలి.

"మన రాష్ట్రంలో ఎన్ని మాతన మార్గాలు కావాలో మన ప్రభుత్వము ప్రాసింది. కాని వాటి ఒక పరిశీలన పెద్దది లేక పెద్దలేవు వున్నతోట్ల కొత్త మార్గాలు వస్తున్నారు. కడపనుంచి రాతోపటుకు రైలు లేదుగనుక కేయ మంటే చేయరు."

శ్రీ సుందరయ్య-తిరుచ్చిరావలిలో ఏమి పెద్దపరిశ్రమ వున్నదికి

ముఖ్యమంత్రి: ఆ సంగతి తెలియదు. ఎవరో బుద్ధిమంతులు కొన్ని పాధించుకుంటారు. వి కాళ్ళ పట్నంలోనుకు మార్గాలు వృద్ధిచేయింపమని మళ్ళీ యత్నిద్దాము. ఎంతవరకు సాధింపగలమో చెప్పలేము.

"ఇక మద్యనిషేధము మానెయ్యమని కొందరు, మానేస్తే సత్యాగ్రహము చేస్తామని కొందరు అంటున్నారు. ఎంత వరకు తెలంగాణాలో అమలుచేయ వచ్చునో ఆలోచించి, సాధకబాధకాలు ఆలోచిస్తాను. ఇది చాలా కష్టమైన నిర్ణయము. ఉన్నచోట తీసివేయడము అసంభవము. మిగతాచోట క్రమముగా చూస్తాము."

"నాగార్జున సాగర్ విశ్వ విద్యాలయాన్ని పెలకొల్పమని కొందరు అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రథమ దశ పూర్తి అయితే కొన్ని భవనాలవస్తాయి. ముందు కాలంగట్లో గుంటూరు కృష్ణా జిల్లాల ఖమ్మంజిల్లాల వారికి ఉపయోగించే యీ విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు."

"వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థుల కోర్కెలు చాలా చిన్నవి. దీనికి యిన్నాళ్లు ఆందోళన జరగడము కాగుండలేదు, నేను అప్పుడు ముఖ్యమంత్రిని గాక పోయినా వాళ్లు నాదగ్గరకు వచ్చారు. అప్పుడు నాకు ఎవరు కనపడుతారు మాట్లాడానికి అందువల్ల చెప్పలేదు ఏమైనా కలిగితే విశ్వవిద్యాలయ అధికారులలో కోర్కెం చేసుకుంటున్నానంటారు.

శ్రీ సుందరయ్య-డబ్బు యివ్వడము అపవచ్చుగదా.

ముఖ్యమంత్రి: అదికేవ మన పిల్లలే యిబ్బంది పడతారు. దీని అందువుంటే ఈ విషయమై ఆలోచించి తగు చర్య తీసుకొన మాస్తాము.

శ్రీ సుందరయ్య-జానులో పల ఫలితాలు వచ్చేట్లు చాస్తారా?

ముఖ్యమంత్రి:-విశ్వవిద్యాలయాన్ని సర్దిపరించి సంగతి తెలుసుకుంటాము.'

"పంచాయతీ సమితులు మన పద్ధతి కాకున్నదనీ ఇతర రాష్ట్రాలన్నీ అమలు చేస్తుంటే యీ పద్ధతి కాగుండడము లేదు పడము పలబాగాదనుకుంటాను.

పంచాయతీ, జిల్లాపరిషత్తులు జమీందారీల మాదిరిగా వున్నకంటే పంచాయతీలతో ప్రభుత్వము ప్రత్యేకముగా సంబంధము పెట్టకుంటే ఎలా సాధ్యము? చిన్న చిన్న విషయాలు పంచాయతీలే చూసుకోవాలి. ఇదే పోడ్ ఆఫ్ మిస్టిమాన్ పత్రికలు వెనుకబడుకరాదనుకు ప్రతిపక్షం వాయకులకు కాగుండలేదు. ఆపక్షము ఎంతో దౌర్జన్యము చేస్తుందో కాకు తెలుసు, ఆ సంస్థల్పసంఖ్యాకులైన మనుష్యులు తెలంగాణాలో హిందువులతో కలసి మెలసి పనిచేయుంటదానికి కృషి చేస్తే శ్రీ కొవాసి ఏమి చెప్పినా పాసు ధూతితో పరిశీలిస్తాను."

"అన్ని ప్రమాదాల గురించి శ్రీ లచ్చన్న చెప్పారు. మరి పాకలు వేసుకునేచోట యీ ప్రమాదాలు వస్తున్నాయి. అందులో కాగుండ ప్రాంతాల్లో ఎక్కువగానే ప్రమాదాలు ఏటా జరుగుతూ వుంటాయి. మరి ప్రతి తాలూకా కేంద్రములో యీ అగ్నిమాపక దళాలను నెలకొల్పుతున్నాము, కాని యిది చాలవు."

"ఇక పంచాయతీలు తప్పచేస్తే అధికారము ప్రభుత్వానికి వుండకపోతే ఎవరికి వుండాలి. ఒక ఉద్యోగిని ఉద్యోగములోనుంచి తప్పించలేని ఈ వికేంద్రీకరణ ఏమని ఒకరు పన్ను అడిగారు. మంచినికి అధికారము లేదని అనవచ్చు గాని ముందే పుట్టగిని తొలగించడానికి చూస్తుంటే యిక ముందుకు వచ్చి కష్టే అని నేను అన్నాను. మనము ఇక్కడ అధికారాలు సక్రమముగా తలాయిస్తున్నాము. అలాగే గ్రామాల్లో ఒక్కొక్కప్పుడు తప్పులు చేయొచ్చు ఇంకా న్యాయదృష్టిగ్రామాల్లో కొంత మిగిలి వుంది. తమ వికేంద్రీకరణము జయప్రదము చేయడానికి మనమంతా తోడ్పడాలి."

"నా ప్రభుత్వము" అని గవర్నరు అనడము బాగుండలేదని శ్రీ అంజయ్య రెడ్డి అన్నారు. నాకేమి ఆ మాటన బాగానేవుందిగా ప్రభుత్వము అనగానే అంటే కాగుంటుందనే జాబితా రాజ్యాంగ విషయమైన లాబాదేలేల ఏమి వున్నాయో చూడాలి. ఢిల్లీలో రాష్ట్రపతిగూడా నా ప్రభుత్వము అంటున్నారనుకుంటాను.

ఇక మామూలు ఆస్పత్రులకేవైద్యులు లేకపోతే పంచార వైద్యాలయాలకు వైద్యులు ఎక్కడనుండి వస్తారు కొందరు విద్యార్థులు వైద్యకళాశాల నుండి బాచ్చాక కొంతకాలానికి అది సాధ్యపడవచ్చునేమో. రాష్ట్రములో నీటివనరుల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులపనులపై మన శక్తులను కేంద్రీకరిద్దాం.

సవరణలు ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులకు విన్నవించగా సవరణ అవసరము లేకుండా ప్రభుత్వము ముందు అవకాశము కల్పించవచ్చని ఈనాడు సవరణలను ఉపసంహరించుకోమని అన్నారు

తరువాత ప్రతిపక్షమువారు ఇచ్చిన కోత తీర్మానములు కొన్నింటిపైన ఓట్ల విభాగము తీసుకోబడింది.

శ్రీ సుందరయ్య ప్రతిపాదించిన ఈ క్రింది కోత తీర్మానముపై ఓటు తీసుకున్నారు. "అయితే ఎన్నికలలో ఒక్కొక్క నియోజకవర్గములో విస్తృతిగా లక్షలాదిగా డబ్బు ఖర్చు పెట్టడము, పారాణి పోయించడము, ప్రతిపక్ష అభ్యర్థులపై ప్రజలపై అనేక దౌర్జన్యాలు చేయడము, ప్రభుత్వ యంత్రాంగాన్ని, ఉద్యోగులను ఉపయోగించడము, కొన్ని నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థుల తరపున పోలీసు ఉద్యోగస్తులు ప్రజలపై దాడులుచేసి, కేసులు పెట్టి వ్యవహరిస్తూ కావడము మన భారతదేశములో ప్రజాతంత్ర విధానమునకు పనున్న ప్రమాదము గుర్తించక మన ప్రాచీన భారత్ లో ప్రజాతంత్ర పేళ్లు దన్నుకున్నదని అన్నందులకు ఈ సభ విచారిస్తున్నది."

సవరణకు అనుకూలముగా 62 గురు ప్రతికూలముగా 125 మంది తటస్థముగా 6 గురు వున్నారు. సవరణ వీగిపోయింది.

అదనపు పన్నులకు వ్యతిరేకముగా ఇచ్చిన కోత తీర్మానానికి అనుకూలముగా 65 వ్యతిరేకముగా 128 తటస్థముగా నుస్తుతి వున్నారు. సవరణ వీగిపోయింది. కొన్ని కోత తీర్మానాలపై కమ్యూనిస్టులు, కొందరు స్వతంత్రులు స్వతంత్రపార్టీవారు శ్రీ విశ్వనాథము కలిసి ఓటు చేశారు. చివరికి ధన్యవాద తీర్మానము ఆమోదించబడింది. సమావేశాన్ని సభాపతి కోమటి వారము ఉదయం 9½ కు వాయిదా వేశారు.

కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం సేవ

(1 వ పేజీ తరువాయి)

సహించాలని కోరారు

పత్రికోత్సవ సంఘం అధ్యక్షులు పూర్వ ముఖ్యమంత్రి శ్రీ కాసోదరం పంతులయ్య సభాధ్యక్షులకు అధ్యక్షులకు అందరికీ స్వాగతము ఇస్తూ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయ చరిత్రలో ఈరోజు చిరస్మరణీయమైనరోజు అనీ ఈ ఉత్సవాలు కార్యక్రమము భావి తరాలవారికి జ్ఞాపకముంచేట్లు ఒక మహోన్నత స్థానవిర్మాణాన్ని పాధించ గలిగితే ప్రశంసనీయమని అన్నారు

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ భాషానిలయ స్థాపకులకు జోహార్లు అర్పించారు. జిజ్ఞాసువులకు పదకొండవేల పుస్తకాలను, ఆరువేల పత్రికలను అందజేసిన ఆంధ్రదేశమున ప్రతి ఇంటా స్మరించవలసి శ్రీకృష్ణదేవరాయలు పేరట నెలకొల్పబడిన యీ సంస్థ తెలుగుదేశానికి ప్రజకు ఇతోధికముగా ఉపయోగపడగలదనే ఆశను వెల్లడించారు.

ఉత్తరప్రదేశ్ గవర్నరు చార్జర్ బూర్గుల రామకృష్ణారావు తమ అధ్యక్షత ప్రసంగంలో 40 ఏండ్లనుండి తమకు తమ నిలయంతోగల పన్నిహిత సంబంధాన్ని గూర్చి తమ సంస్థను కొలకొల్పిన మహోపకులుల చరిత్రను గూర్చి పెద్దతూ భవనాల విషయంలోగాని, పుస్తకాల సంఖ్యలోగాని ఇది అపూర్వమైనదిగా కాకపోయినా తెలంగాణా ప్రజాస్వామ్యోద్యమ విమోచనకు రాజకీయ చైతన్య ప్రబోధానికి నిలయమై అవస్థ పాలమ్యమైన ప్రయోజనాన్ని కలిగించిందన్నారు. తెలంగాణా యుద్ధకాలంలో పెద్దలో ఏ కర్గానికి, పక్షానికి చెందిన వారికైనా ఇది సమావేశస్థలముగా వుండి ఆలోచనాలకు కలిగించిందన్నారు. దీనిని ఒకరు విప్లవకేంద్రమని అన్నారని ఇందులో నిజమెంతో వున్నదీ అది మూడుపాటివారి రహస్యమని అన్నారు. శ్రీ రావిశెట్టి రంగారావు, రంగరాజమన్నారు కొత్తపల్లి జాలత్యన్నరావు, అదిపూడిసోమనాథరావు అదిరాజు వీరభద్రరావు, వెంకట్రామారెడ్డి, కొండా వెంకటరంగారెడ్డి, పురం విశ్వనాథము, వి. నరసింగరావు డాక్టర్ పి. వెంకట రమణయ్య, కలకలలను వెంకట్రామయ్య అధునికులలో డాక్టరు వి. రామరాజు దాకరధి, పోతుకూచి సాంబశివరావు ప్రభృతులు ఎందరో దీని అభివృద్ధికి కృషిచేశారని వారి అందరినీ పేరు ప్రస్తుతించారు. ఆంధ్రసారస్వతపరిషత్ వాడు చక్కని భవనాన్ని పాధించినట్లే, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం వారు గూడా పేరుకు తగిన శోభాయమానమైన భవనాన్ని సమకూర్చుకోగల్గారని ఇందులో ప్రజల సహకారము పూర్తిగా లభిస్తుందని ఆశిస్తున్నానని చెప్పారు.

భాషానిలయఅధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయనికేవలము దాని మహత్తర చరిత్రను ప్రస్తావిస్తూ ఉద్గ్రంథాపాదతాడనముతో స్పృహతప్పి పడిపోయిన తెనుగుభాషకు పునః ఈ నిలయము ప్రాణప్రతిష్టచేసిందని, అట్టి భాషానిలయమున్న తెనుగుగడ్డపైనే ముక్కచెక్కలుగావున్న తెనుగుధూమి విశాలాంధ్రమై ఆంధ్రరాజధాని నగరముగా విలసిల్లుతోందని, వాస్తవముగా ఈ సంస్థ వజ్రోత్సవాలుచేసుకోవడానికి తగిన సంతమహత్తరమైన సంస్థగా తీర్చిదిద్దిన మహనీయులందరికీ జోహార్లు అర్పిస్తున్నామని చెప్పారు. ఈ సంస్థ భవన నిర్మాణానికి అంతా తోడ్పడాలన్నారు.

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ కేంద్రమంత్రి డా॥ బి. గోపాలరెడ్డి, కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి లోక్ సభ సభాపతి శ్రీ మావళంకర్, అనంతశయనం అయ్యంగార్ ప్రభృతుల సందేశాలను శ్రీ మా మి డి పూ డి ఆనందము యం. యల్. సి. చదివారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయ, సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సదర్భాన్ని ప్రారంభిస్తూ గ్రంథాలయోద్యమము దేశములో పొందిన అభ్యుదయాన్ని వివరించారు.

గ్రంథాలయాలకువచ్చే పాఠకుల మనస్తత్వాన్ని భిన్నమనస్తత్వాలను గూర్చి చెప్పుతూ ఈ సంస్థలను నిర్వహించే నిలయాధికారి ఎంతో ప్రత్యుత్పన్నమతిఅయివుండాలో చెప్పారు ఈ గ్రంథాలయ నిర్వహణలో పట్టభద్రత నిర్వర్చిన సంగతి తెలుపుతూ దేశములో విజ్ఞానాభివృద్ధికి గ్రంథాలయాలు ప్రత్యేకముగా శ్రీ కృష్ణదేవరాయ భాషానిలయము చేసిన సేవను ప్రస్తుతించారు.

శ్రీ చింతా కృష్ణమూర్తి బృందమువారు 'ఉపాపరిణయం'ను ప్రదర్శించారు.

క్రొత్తగూడెం పోలీసుకాల్పులు: ముఖ్యమంత్రి సమర్థన

పరిస్థితి శాంతించగానే ఘోరక్‌పూర్ కార్మికులను పంపివేసే విషయం ఆలోచించవచ్చని సలహా

(ఆంధ్రపత్రిక పత్రికా)

హైదరాబాద్, మార్చి 24: మార్చి 23 న కొత్తగూడెంలో జరుగుతున్న కార్మికులలోని రెండువర్గాల మధ్య జరిగిన కొట్లాట, పోలీసుల కాల్పులు, తత్ఫలితంగా 6 మంది మరణించడము, 90 మంది గాయపడిన సంఘటనల గూర్చి చర్చించేందుకు నేడు శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ సి. సుందరయ్య ప్రతిపాదించిన వాయిదా తీర్మానమును సభాపతి శ్రీ కె. వి. సుబ్బారెడ్డి నిరాకరించారు

పోలీసు కాల్పుల ఫలితంగా ఒక్కమంది చనిపోయాడు. ఘర్షణ పడిన కార్మికుల వర్గాల్లో ఘోరక్ పూర్ కార్మికుల వర్గమొకటి. కొత్తగూడెం కార్మికులవర్గం రెండవది

ఘోరక్ పూర్ కార్మికులు కొత్తగూడెంకు తీసుకరాబడినవారు పొగసగుల యాజమాన్యము ఘోరక్ పూర్ కార్మికులను తరచుగా తీసుకుంటూ వుండటము కొట్లాటలకు ఆస్పద మవుతున్నది. కొత్తగూడెంలో జాతీయ కార్మికసంఘం ఏర్పాటైంది ఈ సంఘ సభ్యులు కార్మిక వాడలకు వెళ్ళి తిరిగి పనిలోకి వెళ్ళకలసినదిగా విజ్ఞప్తి చేశారు.

1962-63 బడ్జెట్ పై సాధారణ చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24: కొత్తగూడెం పొగసగులలో పనిపాటలు యింకా నిలిచిపోయే ఉన్నప్పటికీ పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని యిక్కడికి అందిన తాజా వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

అక్కడికార్మికవర్గాలమధ్య యిటీవల చెలరేగిన ఘర్షణలపై మేజస్ట్రేటు విచారణ జరగాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది

కార్మిక వర్గాలమధ్య విద్వేషం జేగొట్టడానికి గాను అధికారులు, అధికార ప్రముఖులు, కార్మిక నాయకులతో ఒక శాంతిసంఘం ఏర్పాటైంది ఈ సంఘ సభ్యులు కార్మిక వాడలకు వెళ్ళి తిరిగి పనిలోకి వెళ్ళకలసినదిగా విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీలో 26 న సంభాషణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23. ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మార్చి 26 న రేపిన 1961-62 అనుబంధపు అంచనాలు, 1956-57, 1957-58 అదనపు గ్రాంటులను శాసనసభలో ప్రతిపాదిస్తారు.

1962 63 బడ్జెటుమీద (వివిధ పద్దులమీద వోటు తీసుకోడం) సాధారణ చర్చ మార్చి 6 న ప్రారంభమయి, 27 న ఆఖరుకుతుంది. 1962-63 పద్దులమీద చర్చ జరిగినతర్వాత వోటు తీసుకోడం జరుగుతుంది 196 -62 అనుబంధపు అంచనాలమీద, 1956-57, 1957-58 అదనపు గ్రాంటులమీద మార్చి 29 న వోటుతీసుకుంటారు.

వోటాయింపుల బిల్లులమీద మార్చి 30 న చర్చ జరుగుతుంది. వోటింగ్ కూడా అప్పుడే జరుగుతుంది.

లీటర్లలో పాలసరఫరా

ఏప్రిల్ 1 నుంచి నగరంలో అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

"హైదరాబాద్, మార్చి 24: నగరానికి పాలసరఫరా పథకంక్రింద పాలకొనుగోలు అమ్మకాలను ఏప్రిల్ 1 నుంచి హైదరాబాదులో కిర్ణమంచి లీటర్లకు మారుస్తున్నట్లు హైదరాబాదు పాలసరఫరా ప్రత్యేకాధికారి తెలియజేస్తున్నారు.

పాలకొనుగోలు అమ్మకాలకేంద్రాలలో ఆర్డరీటరు కిలోలు, ఒక లీటరు స్టాండర్డ్ కిలో గిన్నెలను ఏర్పాటు చేశారు. లేదుకంటే కొంచెం ఎక్కువగా వుంటుంది లీటరు. ధరలను అందుకు తగిన విధంగా మార్చారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24 ప్రభుత్వ ప్రధాన సచివుడు (చీఫ్ సెక్రటరీ) పదవి వెంకట్రావుదానాన్ని మార్చి 20 నుంచి అమలుపరుస్తున్నట్లు ప్రకటించారు కాగా సభ్యులు శ్రీ మంతెన వెంకటనూర్యనుబ్బరాజు (కొత్తపేట) ఆ పదవికి నియమితులైనారు

ఉస్మానియా వైద్యకళాశాల (హైదరాబాదు)లో ఇంతకుముందు పాథాలజీ ప్రొఫెసరుగా వున్న డా॥ వి. గోపాలరావు పదేళ్ళ పర్యటనానంతరం తిరిగివచ్చినందుకు మళ్ళీ అదే ఉద్యోగంలో ప్రవేశిస్తారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్లుగా వున్న శ్రీయుతులు కె. అబ్దుల్ సత్తార్, కె. చెన్నకృష్ణయ్య, జి. సూర్యనారాయణలను పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్లుగా తాత్కాలికంగా నియమించారు.

మేజస్ట్రేటు విచారణ

పరిస్థితి ప్రశాంతంగావున్నట్టు

వార్తలు

హైదరాబాద్, మార్చి 24. కొత్తగూడెం పొగసగులలో పనిపాటలు యింకా నిలిచిపోయే ఉన్నప్పటికీ పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని యిక్కడికి అందిన తాజా వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

అక్కడికార్మికవర్గాలమధ్య యిటీవల చెలరేగిన ఘర్షణలపై మేజస్ట్రేటు విచారణ జరగాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది

కార్మిక వర్గాలమధ్య విద్వేషం జేగొట్టడానికి గాను అధికారులు, అధికార ప్రముఖులు, కార్మిక నాయకులతో ఒక శాంతిసంఘం ఏర్పాటైంది ఈ సంఘ సభ్యులు కార్మిక వాడలకు వెళ్ళి తిరిగి పనిలోకి వెళ్ళకలసినదిగా విజ్ఞప్తి చేశారు.

బహుమతి పులి పిల్లల మరణం

న్యూఢిల్లీ, మార్చి 24: అమెరికా అధ్యక్షుని పత్నికి భారత విదేశవ్యవహారాల శాఖవారు బహుమానం యిచ్చిన రెండు పులి పిల్లలు "మోహన్-మోహినీ లు నేడు ఉదరకోశవ్యాధి [కలరాతంటి వ్యాధి] సోకియై ఒక దానితర్వాతఒకటమరణించాయి. వీటి స్థానే అమెరికాకు మరి రెండు కొత్త పులిపిల్లలను పంపుతారు. ఇవి కొన్ని రోజులలోనే అమెరికా చేర్చబడ్డ పులిండగా యీ దుర్ఘటన సంభవించింది.

ధరల అదుపుకు ప్రభుత్వ కృతనిశ్చయం

కేంద్ర ఆర్థికమంత్రి హామీ

తాత్కాలిక బడ్జెట్‌కు లోక్‌సభ ఆమోదం: కొత్తపన్నుల విషయమై మొరార్జీ మౌనం

న్యూఢిల్లీ, మార్చి 24:

ధరలను పెచ్చుపెరుగకుండా అదుపు చేయటానికి ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందని మన అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా నిర్ణీత పద్ధతిన కొనసాగించాలంటే ధరల స్థిరత్వం అవసరమని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు లోక్ సభలో అన్నారు.

తాత్కాలిక బడ్జెట్ పై జరిగిన చర్చలో అసలు బడ్జెట్ ప్రతిపాదిస్తే టప్పుడు పన్నుల భారాన్నుండి సామాన్యుని మినహాయించాలని పక్షులు చేసిన సూచనలపై వ్యాఖ్యానించి నిరాకరిస్తూ ఆర్థికమంత్రి తాము ఇప్పుడు పన్నుల విషయం ప్రస్తావిస్తే అపన్నులను గురించిన రహస్యాలను ఏకో విధంగా వెల్లడించిన వెల్లుతుందని ఆయన అన్నారు.

కుంగుబాటు కేంద్రం యిచ్చగలదనం అప్పుడు 25 శాతంగా మార్జిన్ ఉంటుంది. ఆర్థిక సంఘంలో ప్రభుత్వ సభ్యుడు శ్రీ జి. ఆర్. కౌముది ఇందు కభ్యంతరం చెప్పారు. సంఘం వారి ఈ సిఫార్సును కేంద్రం ఆమోదించే పక్షంలో ప్రణాళికా నిర్వహణలో రాష్ట్రాలకు తాము చెప్పినట్లు వినిపించుకునే అధికారం కేంద్రానికి తగ్గిపోతుందని వాదించి పై సిఫార్సును తమ విప్రతిపత్తిని తెలియచేశారు.

"అందుచేతనంటే ఆర్టికల్ 275 (1) క్రింద ఇచ్చే గ్రాంటులను ఒకసారి ఇచ్చినతరువాతి ఉపసంహరించు కుపోరుదుకుగానీ, సిఫార్సు ఆమోదించిన తరువాత ఆర్థిక సంవత్సరంలో కొంత భాగానికి ప్రభుత్వ న్యాయాన్ని మంజూరుచేసే పద్ధతులను లోక్ సభ నేడు ఆమోదించింది. తాత్కాలిక సాధారణ బడ్జెట్ లోని అన్ని పద్దులనూ, ముఖ్య కొలానికి ప్రభుత్వన్యాయాన్ని ఏడు రోజ్ల కేందుకు పరిహారవిధినుండి 174608000 రూపాయలు తీసుకునేందుకు వీలు కలిగించే అప్రోప్రియేషన్ బిల్లును లోక్ సభ ఆమోదించింది.

రాష్ట్ర ప్రణాళికలలో రెవెన్యూ కాతాక్రింద ఆయ్యే ఖర్చులలో మూడో 76 శాతంలు గ్రాంటులగా మూ 26 శాతంలు మంజూరు పద్ధతిని యివ్వనిదానిగా ఆర్థికసంఘం చేసిన సిఫార్సును కేంద్ర ప్రభుత్వం ఎందుకు తిరస్కరిస్తున్నది ఆర్థిక మంత్రి శ్రీ దేశాయ్ తిరిగి ఈ సందర్భంలో వివరించారు.

ఆర్థిక సంఘంవారు తమ సిఫార్సులలో ఈ సిఫార్సుకు అవగా రాష్ట్రాల ప్రణాళికలలో రెవెన్యూ కాతా ఖర్చులకు ఆయ్యే మొత్తాలలో 3/4 వంతును సహాయపు గ్రాంటులక్రింద రాజ్యాంగంలోని 275(1) ఆర్టికల్ క్రింద గ్రాంటుగా మంజూరు చేయవలసిందని అధిక సంఖ్యాక నిర్ణయం చేశారు.

మిగిలిన 1/4 వంతు భాగాన్ని రాజ్యాంగంలో 282 ఆర్టికల్ క్రింద యివ్వవలసిందనికూడ సూచించారు. ఇలాచేస్తే కేంద్రంచేసే సహాయంలో రాష్ట్రాలకు నూటికి 75 వంతులలాంటి షరతులు పెట్టక, ఎటువంటి ఒడ్డీలు లేకుండా గ్రాంటులక్రింద ఇచ్చి వెయవలసి ఉంటుంది. రాష్ట్రాలకు తమమాట వినిపించుకొనే ఇవ్వవసటానికిగాని, చేయగా పెట్టినట్లు అమలు జరిపిస్తే ఇస్తామనిగాని అనటానికి వీలు లేదు. ఆర్టికల్ 282 క్రింద యిచ్చే మొత్తాల విషయంలో మాత్రమే ఇటువంటి అధికారం వెలయించడానికి వీలుంటుంది. కాబట్టి కేంద్రం అధికారపద్ధతిని కాదన్ని అంగీకరించి ఈ సిఫార్సును తిరస్కరించింది. ఆ సిఫార్సులు తిరస్కరించటానికి శ్రీ మొరార్జీ ఈ కారణాలనే చేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రణాళికలకు సాలువారీగా కేంద్రం యిస్తున్న సహాయం తన సిఫార్సును తిరస్కరించినందున ఏమాత్రం తూకదని ఆయన అన్నారు.

పారశాఖల వ్యయం క్రమంగా తగ్గుతూవస్తున్నదని ప్రతిపదీనా ఇందువల్ల అనేక లక్షల రూపాయలు పొదుపుఅవుతున్నాయని శ్రీ దేశాయ్ అన్నారు. ఉన్నతి స్థాయి ఉద్యోగులలోని లంచగొండితన నిర్మూలనను అరికట్టలేదనే ఆరోపణను మంత్రి ఖండించారు.

చిన్న ఉద్యోగులలో అవినీతి ఉందని ఆమోదిస్తూ దానిని సమర్థంగా నిర్మూలిస్తున్నట్లు మంత్రి అన్నారు.

ప్రస్తుత స్థాయిలో ఆదాయపుపన్ను మీద సర్చార్జీ కొనసాగాలని కోరే బిల్లును ఆర్థికమంత్రి ప్రవేశపెట్టారు. ఈ బిల్లును సభవారు సోమవారంనాడు పరిశీలిస్తారు.

ఢక్కాలో వర్శిటీ విద్యార్థి ప్రదర్శనల తీవ్రత

పోలీసుల బాష్పవాయు ప్రయోగం

ఢక్కా, మార్చి 25: పాక్ కొత్త రాజ్యాంగంపట్ల నిరసనగా, ఢక్కా విశ్వవిద్యాలయంనుంచి నిన్న కాలేజీ విద్యార్థులు ఊరేగింపుగా వెళ్లి విద్యార్థులను ఉద్యమించమని పిలుపునిచ్చారు. ఈ ఊరేగింపుగా వెళ్లిన విద్యార్థులు ప్రదర్శనలను చెదరగొట్టేటందుకు తొలుత పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు. లాఠీఛార్జీ చేసి ఆత్మరక్షణ అశ్రుగుండ్లనిద్యార్థులను స్వాధీనపర్చుకున్నారు కూడా.

కొత్త రాజ్యాంగానికి వ్యతిరేకనాదం, రాజకీయ ఖైదీలను విడిచిపుచ్చమని, ప్రజాస్వామ్య రాజ్యాన్ని కాపాడాలని విద్యార్థులు గత కొద్దిరోజులు తీవ్రంగా పోరాడుతున్నారు. అర్థరాత్రివరకూ అందిన వార్తలలో నిన్నటి సంఘటనలలో ఎందరు గాయపడింది తెలియలేదు

పోలీసులపై రహస్యముఠాల నిర్మూలనకు ఫ్రాన్స్ నిశ్చయం

డిగోల్ ఆదేశంపై అన్నిరకాల చర్యలకు హైకమీషనర్ ప్రయాణం

పారిస్, మార్చి 24:

రహస్య సైనికముఠాలను పూర్తిగా అణచివేసేటందుకు అవసరమైన అదేశాన్ని తీసుకుని ఫ్రెంచి హైకమిషనర్ శ్రీ క్రిస్టియన్ ఫౌచెట్ ఆల్జీరియాకు నేడు వెళ్ళారు అధ్యక్షుడు డిగాలే ఈయనకు "నిర్దాక్షిణ్యంగా అన్నిరకాల ప్రక్రియలలోను రహస్య సైనికదళాలను అణచివేయ"మని ఈయనకు అదేశమిచ్చారు.

ఈ వారాంతంలోగా క్రొత్త తాత్కాలిక ఆల్జీరియా ప్రభుత్వం వెనుకటి ఆల్జీరియా అధ్యక్షుడైన శ్రీ అబ్దుల్ రహమాన్ అధ్వర్యంలో పని చేయగలదని తెలుస్తున్నది.

నిన్న జరిగిన పోరాటంలో గాయపడ్డవారిని ఆసుపత్రులలో చేర్చ

క్రీడారంగం

మూడవ టెస్ట్:

4 వికెట్లకు 263 పరుగులతో వెస్టిండీస్ జట్టు ముందంజ

కన్హాయ్ 90 పరుగులతో అవుట్

బ్రిడ్జిటౌన్, మార్చి 24:

భారత-వెస్టిండీస్ జట్టుమధ్య జరుగుతున్న మూడవ టెస్ట్‌పోటీ నేడు రెండవరోజున వెస్టిండీస్‌జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు కోల్పోయి, 263 పరుగులు చేసింది. కన్హాయ్ 90 పరుగులుచేసి నుర్తి చేతిలో అవుటయ్యారు. నేడు ఆట ఆఖరయ్యేవేళకు గిల్స్, సోలమన్లు బ్యాట్ చేస్తున్నారు.

రోహన్ కన్హాయ్ (90) కోవార్డు హంట్ (59) ల బ్యాటింగ్ ప్రతిభతో వెస్టిండీస్ స్థితి బలపడింది ఇంకా ఆరు వికెట్లు చేతిలో వుంచుకుని అయిదు పరుగుల అధిక్యతను సంపాదించింది తొలిదయం ఆట ప్రారంభమయే వేళకు పెవిలియన్ బంటగా హంట్ మెక్ మారిస్‌లు భారత్ ఆటగాళ్ళ బౌలింగ్, ఫీల్డింగ్ ధాటికి లొంగి, 120 నిముషాలలో 62 పరుగులే చేయగలిగారు అంచేతనే మరి చివరిబంతికి మెక్ మారిస్ అవుటయ్యారు. కన్హాయ్ హంట్‌తో కలసి స్కోరు 152 పరుగుల వరకు తీసుకువచ్చారు. హంట్ 59 పరుగులు (7 బౌండరీలు) (2 5 నిలు) చేసి వికెట్-కీపర్ ఇంజనీర్ చేతిలో అవుటయ్యారు. అతివెనుక కన్హాయ్ పోవర్స్‌తో కలసి ఆడుతూండగా 90 పరుగులకు (130 నిముషాలు) రనౌట్ అయ్యారు. పోవర్స్ (42) నడ్కర్ణి చేతిలో అవుటయ్యారు. సోలమన్, (28*) గిల్స్ (1) ఇంకా బ్యాట్ చేస్తున్నారు. ఇంజనీర్ ముస్తర్స్‌ని అవుటుచేశారు.

స్కోరు వివరాలు:

భారత్ మొదటి ఇన్నింగ్స్ 258.

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్ 4 వికెట్లకు 263.

పంటి (సి) ఇంజనీర్ (బి) సుర్తి 59

మెక్‌మారిస్ (సి) ఇంజనీర్ (బి) మురాని . 59

కన్హాయ్ రన్‌ఔట్. 90

పోవర్స్ (సి) ఇంజనీర్ (బి) నుర్తి. 42

సోలమన్ నాటౌట్. 28

గిల్స్ నాటౌట్. 1

ఎక్స్‌ట్రాలు. 10

వికెట్లు పడినవరుసలు:

1-67, 2-152, 3-226, 4-255

బౌలింగ్ వివరాలు:

దేశాయ్	16-6-18-0
సుర్తి	21-3-62-1
దుర్రాని	28-4-92-1
నడ్కర్ణి	22-9-82-1
బోర్డే	16.2-43-0
జయసింహ	1.0- 6-0

అదివారంనాడు విశ్రాంతి రోజు గనుక ఆట మరుసటి రోజు సోమవారం జరుగుతుంది.

కంట్రాక్టర్ ఆరోగ్యం

నెమ్మదిగా కోలుకుంటున్నారని డాక్టర్ల ప్రకటన

బ్రిడ్జిటౌన్, మార్చి 24 భారత్ క్రికెట్ జట్టు కెప్టెన్ శ్రీ వాలీ కాంట్రాక్టర్ క్రమంగా కోలుకుంటున్నారని ఆయన చికిత్సపొందుతున్న జనరల్ ఆస్పత్రి డాక్టర్లు నేడు ప్రకటించారు. శ్రీ కంట్రాక్టర్ మెదడుకు గత ఆదివారం రెండుసార్లు ఆపరేషన్ చేశారు. ఆయన ఆస్పత్రినుంచి ఎప్పుడు విడుదలయేదీ వారు తెలియజేయలేదు.

ఫైనల్సులో ఫ్రేజర్ సోదరుల గెలుపు

అఖిలభారత హార్డుకోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్ కైవసం

మద్రాసు, మార్చి 24 టెన్నిస్‌లో మేటి పోరాటములగా గణింపబడే నీల్ ఫ్రేజర్, జాన్ ఫ్రేజర్ అఖిల భారత హార్డ్‌కోర్టు టెన్నిస్ ఛాంపియన్‌షిప్ డబుల్స్ ఫైనల్సులో భారతి ప్రవీణులయిన రామనాథన్ కృష్ణన్, వలేపకుమార్ లను గత సాయంత్రం ఎగ్మూరు స్టేడియంపద్ద 7-5, 7-5 స్కోరు తో ఓడించారు. మద్రాసు టెన్నిస్ క్రీడాభిమానులు ఆస్ట్రేలియా సోదరుల స్వైరవిహారాన్ని ఆత్యంతాసక్తితో తిలకించి ముగ్ధులయారు.

ఈ ఆటసమయం సింగిల్స్‌పోటీలో ప్రేమజిత్ లాల్ నీల్ ఫ్రేజర్ చేతిలో ఓడిపోయారు. స్కోరు 6-3 8-6, 6-1 నీల్ ఫ్రేజర్ రెండు సోమవారంనాడు ఫైనల్సుపోటీ ఆర్ కృష్ణన్‌తో ఆడతాడు

ఫ్రేజర్ సోదరు జంట ఆటను చాలా కష్టపెట్టించింది వారిరువురు, సర్వీస్ లోను, బంతులు తీయడంలోను చక్కని క్రమశిక్షణ-కనబరిచారు ఎడుటి ఆటగాళ్ళ బలహీనతను కనిపెట్టి సేవ్వుగా బంతులు విసరడంలో వారికి వారేసాటి అనిపించారు భారత్ టెన్నిస్ ఛాంపియన్ ఆర్. కృష్ణన్ తన శక్తినంతటినీ వినియోగించి ఆడారు. అయితే వలేపకుమార్‌నుంచి తగిన సహకారం లభించక పోవడంవల్ల ఆయనకేవ్వు కొరగా కుండా పోయింది చివరిదశలలో భారత్ జంట ఆట వెనకపడిపోయింది

సింగిల్స్‌లో మునుపటి విజేతలు ఛాంపియన్ నీల్ ఫ్రేజర్‌కు, భారత టెన్నిస్ యువకవీణుడు ప్రేమ్‌జిత్ లాల్‌కు మధ్య పోటీ చాలా తీరుగా సాగింది. ప్రేమ్ జిత్ లాల్ చూపిన ప్రజ్ఞకు ఉపజ్ఞకు క్రీడాభిమానులు పట్టపట్టే కూర్చ్యాలాలు చేశారు కృష్ణన్‌తో క్రిందటిసారి జంషెడ్‌పూర్‌లో ఆడిన ఆట ఏదో 'ఫ్లూక్' కాదని లాల్ నిన్న నిరూపించారు అయితే అందరూ ఆశించిన విధంగానే నీల్ ఫ్రేజర్ విజయం సాధించారు

పోటీల వివరాలు:

మిక్స్‌డ్ డబుల్స్: కుమారి చిట్టియన్న, సంగమేశ్వరన్-బాల్బిలికుమార్ రాణి, వి కె. పార్థసారథి; సెమిఫైనల్ కుమారి లక్ష్మీకు హాదేవన్ ఎస్ విష్ణు మోహన్ - విజయనగరం రాజకుమారి, వి ఆర్. బాలసుబ్రమణ్యం, శ్రీమతి ఎల్. రత్నం, ఆఖార్ ఆలి - కుమారి చిట్టియన్న సంగమేశ్వరన్.

సింగిల్స్(పురుషులు): నీల్ ఫ్రేజర్ - ప్రేమ్‌జిత్‌లాల్.

డబుల్స్(పురుషులు): నీల్ ఫ్రేజర్ జాన్ ఫ్రేజర్ - ఆర్. కృష్ణన్, వలేపకుమార్.

ఈరోజు పోయంత్రం బొబ్బిలి కుమారరాణి, కుమారి చిట్టియన్న మధ్య స్త్రీల సింగిల్స్ ఫైనల్స్ పోటీ జరుగుతుంది మిక్స్‌డ్ డబుల్స్, ఫైనల్ పోటీ కుమారి లక్ష్మీ, మహాదేవన్, విష్ణు మోహన్, శ్రీమతి ఎల్. రత్నం, అఖ్తర్ అలి మధ్య జరుగుతుంది.

టెన్నిస్ ప్రవీణులు విజయవాడకు పయనం

ఆస్ట్రేలియా సోదరులు నీల్ ఫ్రేజర్ జాన్ ఫ్రేజర్, భారత ప్రవీణులు రామనాథన్ కృష్ణన్, వలేపకుమార్ లు గత రాత్రి విజయవాడకు బయలు దేరి వెళ్ళారు.

ఇద్దరి హత్యకు దారితీసిన వైరం

గ్రామ కక్షల సంఘర్షణ 6 గురికి గాయాలు

ఫరూఖాబాద్, మార్చి 24: ఫరూఖాబాద్‌కు చెందిన కాళ్వాలి పర్కిలు లోని భాయుపూర్ గ్రామంలో నిన్న రెండువర్గాలమధ్య జరిగిన సంఘర్షణలో లాఠీప్రయోగం, తుపాకీ కాల్పులవల్ల ఇద్దరు మరణించారు. ఆరుగురికి స్వల్ప గాయాలు తగిలాయని పోలీసువార్త.

ఒక కానూర్ కొంతమంది గ్రామస్థులమధ్య చిరకాలంగావున్న వైరం హోలీపండుగనాడు తీవ్రస్వరూపం దాల్చింది ఆరోజున హోలీవూరేగింపులో పాలుపడానికి గ్రామపెద్దఅయిన ఆ కానూర్ నిరాకరించాడు గ్రామస్థులను పాలు పడాలని కానించాడు. అందువల్ల హోలీఉత్సవం నిలిపివేయబడింది

నిన్న కానూర్ బంటరిగా పున్నప్పుడు మాటి ప్రతిపక్షపక్షం వారు వానిని బలవంతాన ఒక ఇంటికి తీసుకుని వెళ్ళి హత్యచేసేటట్లు తెలుస్తున్నది సమీపగ్రామంలో నివసిస్తున్న అతని చుట్టాలు పోరరుకు ఈవార్త తెలియగానే వచ్చి గ్రామంపై దాడిజరిపారు. ఎదుటిపక్షంలో ఒకరు మృతిచెందారు ఆరుగురికి గాయాలు తగిలాయి.

ఫరూఖాబాద్ పోలీసులు అరెస్టికి వెళ్ళి పరిస్థితిని అదుపులోపెట్టారు ఇద్దరిని అరెస్టుచేశారు గ్రామంలో సాయుధపోలీసులకాలివిన్యాసం చేయబడింది

మౌంట్ రోడ్‌లో 6 లైన్ల రవాణా

హైకోర్టులో రిట్ వల్ల ప్రారంభోత్సవం వాయిదా

మద్రాసు మార్చి 24. మద్రాసు నగరంలో ప్రధానమైన మౌంట్ రోడ్‌లో కొంతదూరం 6 లైన్ల రవాణా నేడు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ చేయవలసిన ప్రారంభోత్సవం వాయిదా పడింది

ఈ మాదిరి పద్ధతి రవాణా ఏర్పాటు ప్రారంభించటాన్ని అపవలసిందిగా కోరుతూ ఒక ప్రైవేటు వ్యాపారి హైకోర్టులో రిట్‌దాఖలు చేశాడు. ఉదయం 7-30 నుండి రాత్రి 8 గంటల వరకు మౌంట్ రోడ్డులో రిక్షాలు సైకిళ్ళు, చేతిలాగే బండ్లు తిరగడాన్ని నిషేధించడం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా సహేతుకం కాజాలదు. ఈ హైవే ప్రజోపయోగానికి పుద్దేశించబడినది వ్యాపార ఉపయోగార్థం ఒక మనిషి రోడ్డును వుపయోగించుకునే హక్కు రాజ్యాంగంక్రింద కూడుకిచ్చిన ప్రధాన హక్కులలో ఒకటిఅని పిటిషనర్ వాదించాడు.

హైకోర్టు రిట్‌పిటిషన్‌ను అనుమతించి ప్రతివాది అయిన పోలీసు కమిషనర్‌కు నోటీసు జారీ చేయవలసిందిగా ఆదేశించింది

రష్యాచే ఈ ఏడు 250 లక్షల పౌన్లపొగాకు కొనుగోలు

వచ్చేఏడాది మరింత ఎక్కువ క్రయం: రష్యా ప్రతినిధి వెల్లడి

(స్వకీయ విలేఖరి) గుంటూరు, మార్చి 24:

ఈ ఏడాది రష్యా భారత్ నుండి 250 లక్షల పౌన్లు అన్ని రకాల పొగాకును ఖరీదుచేస్తుంది. వచ్చే ఏడాదినుండి యింకా ఎక్కువ ఖరీదుచేస్తుందని రష్యా వాణిజ్య ప్రతినిధి శ్రీ గ్రుజ్ దేవ్ నే డిక్కడ వెల్లడించారు.

భారత పొగాకుసంఘంవారు సంయుక్తముగా శ్రీ జి. వి. ఎస్. ప్రకాశరావు ఆధ్వర్యములో తమ గౌరవార్థం జరిపిన సభలో మాట్లాడుతూ శ్రీ గ్రుజ్ దేవ్ పైవిధంగా చెప్పారు. పొగాకు వ్యాపార ప్రముఖులు శ్రీ ఏకా ఆంజనేయులు మాట్లాడుతూ భారత్ కావలసినంత పొగాకును రష్యాకు తృప్తికరమైన సౌకర్యాలతో విక్రయించగలదని రష్యా ప్రతినిధివర్గానికి హామీఇచ్చారు భారత్ పాలుపడే 1000 లక్షల పౌన్లు పొగాకు పండిస్తున్నదనీ, ప్రపంచంలో పొగాకు వుత్పత్తిలో మూడవదేశమని సీనియర్ మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ ఆర్. వి ఎస్. రావు చెప్పారు రష్యా కోరిన జాత్యాతిమేరకు పొగాకును వర్గీకరించి అగ్రమార్కు చేసి, ఓడలకుఎక్కి సంచీలకు తమ డిపాక్షుమెంటు తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకుంటుందని శ్రీ రావు రష్యా ప్రతినిధివర్గానికి హామీయిచ్చారు. పొగాకు సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. వరసింహారావు మాట్లాడుతూ, భారతీయ పొగాకు వాణిజ్యంలో రష్యా పాలుపడడం పొగాకు వ్యాపారులకు, ఉత్పత్తిదార్లకు చాలా ఉల్లాసకరమన్నారు గతంలో పొగాకును ఖరీదు చేయడంలో పోటీ లేనందున బ్రిటిష్ సంస్థ వ్యాపారులు తమ కిష్టమైనధరలకు పొగాకును ఖరీదుచేసేవారని, రష్యావాళ్ళు అక్కడి కక్కడే డబ్బుయిచ్చి పొగాకును కొనుక్కుపోవడం చాలా సంతోషదాయకమని శ్రీ వరసింహారావు అన్నారు.

శ్రీ గ్రుజ్ దేవ్ మాట్లాడుతూ వాణిజ్య సంబంధాలు భారత-రష్యా ప్రజలు పరస్పరం అర్థంచేసుకోవడాన్ని మరింత పన్నిహితపరుస్తవని ఆశిస్తున్నాను అన్నారు. రష్యా ప్రతినిధివర్గానికి చెందిన మరో సభ్యుడు రమ్యన్ భాషలో మాట్లాడుతూ భారతీయుల ఆతిథ్యాన్ని ప్రశంసించారు

బెంగాల్లో గుర్తుతెలియని 'సాధువు'

నేతాజీ అని పుకార్లు

కలకత్తా, మార్చి 23: కూచ్‌బీహార్ లోని పోల్హారి ఆశ్రమంలో నివసిస్తున్న సాధువు ఎవరో తెలియడంలేదని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యవహారాల మంత్రి శ్రీ కాళీపాద ముఖర్జీ నేడుశాసనసభలో తెలియజేశారు ఈ సాధువే నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొన్ని పత్రికలు ప్రకటించాయి.

ఆ ఆశ్రమాన్ని స్థాపించి కొన్ని సంవత్సరాలయిందని యింతవరకు ఆ సాధువుని ఎవరూ చూసియుండలేదని మంత్రి చెప్పారు.

శ్రీ నిఖిలరావ్ (ఆర్. ఎస్. పి.) ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ఒకతీర్మానాన్ని ప్రకటించారు

సున్నపు బట్టీలకు బొగ్గు సరఫరా

మే నెలనుంచి తగ్గింపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 23: వచ్చే మే నెలనుంచి సున్నపుబట్టీలకు బొగ్గు సరఫరాను కంట్రోల్ తగ్గించి వేస్తున్నారు బట్టీల యజమానులకు ఇక నుంచి వారి అవసరాల దనుసరించి బొగ్గు సరఫరా చేయబడుతుంది ఇప్పటి వరకునుమునిసిపాలిటీలనుంచి లేదా స్థానిక అధికారులనుంచి లైసెన్సులను పొంది బట్టీల యజమానులు బొగ్గు సరఫరా చేయించుకుంటున్నారు.

ఇకముందు యజమానులు తమ దరఖాస్తులను వాణిజ్య పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరుద్వారా పంపవలసి వుంటుంది. క్రిందటి ఆర్థిక సంవత్సరంలో అనగా 1-4-61 నుంచి 31-3-62 వరకు నీరియో నేరేజి తుమువుమ శాలూకా ఆఫీసులో నెల్లించినట్లుగా తిహసిల్దారు నుంచి ఒక సర్టిఫికేటును పొంది దరఖాస్తుకు జతచేసి పంపాలి.

ఈ సంవత్సరంలో బొగ్గు సరఫరాకు ఇదివరలో పంపిన దరఖాస్తులు 1962 జూలై 1 నుంచి దర్జయిపోతాయి.

మొత్తం ఏడాదికి అనగా 1-7-62 నుంచి 30-6-63 వరకు బొగ్గు సరఫరా చేయాలని కోరుతున్న దరఖాస్తులు వాణిజ్య పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు ద్వారా డైరెక్టరేట్ ఆఫ్ కంట్రోల్సు కమోడిటీస్, హైదరాబాదుకు పంపాలి

నదీజలాల వివాదంలో కార్యశూరత కావాలి

రోషం తెచ్చుకొన్నందున లాభంలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24: "1951 కప్పందము న్యాయమని మీరు కాదని కొందరు అంటున్నారు అది తేల్చడానికి న్యాయమూర్తిని చేయాలని నేను కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్నప్పుడు సూచించగా— ఆయన నోరెత్తకుండా కుంటే మంచిదని ఈ సభలోను ఆ సభలోను, ఉపన్యాసాలు ఇచ్చిన పెద్దమనుష్యులు వున్నారు. ఈ విషయంలో భావితరాలవారి క్షేమాన్ని ఊహించి నేను చెప్పాను. నదీజలాల తగాదాలో రోషము పెంచి మీనము మెలిచేసినంత మాత్రాన లాభముండేదు. కార్యశూరత్వము కావాలి" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ సాయంత్రము శాసనమండలిలో గవర్నరు ప్రసంగముపై అభినందన తీర్మానపై జరిగిన చర్చకు సమాధానముగా చెప్పారు.

ముఖ్యమంత్రి ఇంకాఇలాఅన్నారు "శ్రీ పెమ్మరాజు వెంకటరావు నదీజలాల తగాదాసమస్యపై ప్రస్తావించారు ఉదయం శాసనసభలో వివరంగా చెప్పాను. ఈ విషయంలో తగాదా పడకుండా ప్రాజెక్టులను పాధించాలన్నదే నా ఆశ. ఇతరులకు కొట్టకలుగకుండా చేయాలని నా అభిప్రాయము నేను ఇదివరకు హైదరాబాదులో కలిసివున్నాము మాకు మీరు గోదావరి నీరు ఇవ్వకపోతేమము న్యాయమా అని మరాట్వాడాలో నేను సంచారము చేసినప్పుడు అడిగారు అది నిజము కాదు. అంధులు అడ్డుపెట్టరు. మీరు వారి ప్రాజెక్టులకు అడ్డుపెట్టరాదని చెప్పాను. వారు ఎల్లా బాధపడుతున్నారో మనవారు అల్లాగే బాధపడుతున్నారు.

"శ్రీశైలం ప్రాజెక్టు మూసివేస్తే క్రింద ప్రత్యేక సిబ్బందిని నియించి అంకమాలలు, ప్రణాళికలు సిద్ధంచేయించి 1959 లోనే ప్రణాళికా సంఘంవారికి సమర్పించి 20 లక్షల రూపాయలు ప్రాథమికకార్యాల నిమిత్తము ఏర్పాటుచేసి వెళ్లిపోయాను. ఏమి ప్రయోజనం? సంజీవయ్య, పట్టాభిరామయ్య రాజా గార్లకు అందరికీ ఈ ప్రాజెక్టు పనిచెయ్యాలనే వుంది. తగాదాలవల్ల ప్రాజెక్టు కుంటుపడింది నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణము జరుగుతూ డాం ఎత్తు పెరిగితే 80 లేక 40 అడుగుల హెచ్చు నీళ్ళు శ్రీశైలంవద్ద యింకా హెచ్చుగా నిలుస్తాయి. నేను కాంగ్రెసు అధ్యక్షుడుఅయిన మూడు నాలుగు నెలలకే చెప్పాను 1951 ఒప్పందం న్యాయమైనదని ఒక రంటున్నారు; కాదని మరొకరంటున్నారు; అది న్యాయమా కాదో చెప్పడానికి ఒక జడ్జీకి పదవలం డీ అని అన్నాను ఈ యన ఏమీ మాట్లాడకుండా కోర్టు నా మాటకుంటే మంచిది అని ఆ సభా వేదికనుంచి ఉపన్యాసించిన పెద్ద మనుష్యులను నేను మరచిపోలేదు భావి తరాలకోసం నేను చెప్పాను ఉద్రేకములో చెప్పి లాభము లేదు మనకు న్యాయమగావున్న హక్కులకు భంగము లేకుండా పోరాడాడు, శ్రీశైలం ప్రాజెక్టులు రెండూ ఒకటి, ఒకటిన్నర ఏండ్లలో ప్రారంభించి కేటాయించిన మొత్తాన్ని ఖర్చు చేయాలి ఈ విషయములో పొగాకు పన్ని పెంచుకొని మీసం త్రిప్పితే మీసం మెలివేస్తే లాభంలేదు."

ముఖ్యమంత్రి కులతత్వం, ప్రాంతతత్వంకలిగివచ్చిన రెండు అనర్థాలని చెబుతూ, దేశాన్ని యివి మింగివెయ్యకుండాచేయాలన్నారు రెడ్డిరెడ్డికి, కమ్మకమ్మకుకు ఓటు వెయ్యమనడము జరిగిందనీ, శ్రీ సుబ్బారావుగారు బ్రాహ్మణుల దగ్గరకు వెళ్లి బ్రాహ్మణ్ణి గనుక వోటు వెయ్యమని అడుగలేదా న్యాయము మీద వెయ్యి వేసుకు చూచుకోమన్నారు. "కులతత్వము పోవడానికి అంతరాగ్ని వివాహాలు చెప్పారుగాని అవి ప్రారంభమైనాకాలు గేళ్లకుగాని లాభంలేదు కచ్చే 10 ఏండ్లు చాలా గడ్డు సమయం మనకు తక్కని నాయకత్వంలేంది.

రహదారుల మూత

రనీవారి యెస్టేటుమండి మట్టు ప్రక్కల గ్రామములకు రాకపోకలకై గల కాలిబాటల రోడ్లు అప్పయు 31-3-62 వ తేదీన మూసివేయబడును. హెచ్. బి ఎఫ్ మూర్ హెడ్, శక్రటరి రనీవారి, చిత్తూరు.

4 పంక్తుల చదువైన రబ్బరు స్టాంపులు 1-50 రెండు స్టాంపుల ఆర్డర్లకు ఇంక్ ప్యాడ్ ఉచితం N. S Man 56 K P Kol St, Madras-15

రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ గ్యాస్ కాపర్ ట్యూబింగ్ కంప్రెస్సర్ బనోపాట్ (వల్లమీట్) పెట్టెలు ఇంక యితర రెఫ్రిజిరేషన్ సామానులకు మాతో సంప్రతించండి కుండిలియా బ్రదర్స్, 296, లింగిచెట్టివీధి, మద్రాసు-1

కావలెను

నాగపట్నముకద్ద తయారైన చీలలు మరియు పేలికలు మూడులను ఆంధ్రప్రదేశ్‌లోని కూర్పు & పశ్చిమ జిల్లాలలో వినియోగించుటకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను. పూర్తి ఇష్టగల కనీస వ్యాపార మొత్తము వ్రాయండి: ది ఇండియన్ స్టీల్ రోలింగ్ మిల్సు లిమిటెడ్, ఓరియంటల్ బిల్డింగ్స్, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

కావలెను

ఆంధ్రస్టేట్‌లోని ఈ దిగువతెలుపబడిన తాలూకాలలో నెండితం రూ. 150 మరియు అదనపు కమీషనుమీద మాయిక్కా ఖ్యాతిగాంచిన కళకల పిడీలను అమ్ముటకు సేల్సుమన్ కావలెను (1) వరంగల్ పేట (2) నత్నవల్లి (3) మాచెర్ల క్యాష్‌వాయిచేయుటకు కంపెనీపేరిట కీలు ఇవ్వబడును అయితాలాకా వారుమాత్రమే దరఖాస్తుచేయవలెను డిపాజిట్ రూ 500/- వివరములకు M/s సయద్ హమీదుల్లా ఏజి నెం 1176 మద్రాసు-21

ప్రకటన

విశాఖపట్టణంజిల్లా ఏజెన్సీ చింతపల్లి తాలూకా కుడెం గ్రామంలోను చుట్టుప్రక్కల గ్రామములో మంత్రపానులు వేయుటకుగాను, అర్హులు దినుక ఉదయం దరించిన ఆఫీసునకుపంప కోరడమైనది. నెలకు రూ. 80, ఇతర అలవెన్సులు రూల్సుప్రకారముఇవ్వబడును. 25సం మించియుండకూడదు. మిడిల్ ఫైనల్ లేయినింగ్ ప్యాసుకావలెను. అర్హులు 31-3-62 తేదీలోగా చేరవలెను.

జిల్లా హెల్తు ఆఫీసరు, విశాఖపట్టణం.

అంధ్ర యూనివర్శిటీ

నోటిఫికేషను

ఈ యూనివర్సిటీవారి ప్రియానివర్సిటీ పరీక్షలు 1962, ఏప్రిల్ 2వ తారీఖున ప్రారంభమై ప్రతిరోజు ఉదయము 8 గంటలకు బదులు మధ్యాహ్నము 2 గంటలకు ప్రారంభమగునని తెలియజేయడమైనది. ప్రతిరోజు పరీక్ష ప్రారంభమగు కాలమునుతప్ప పరీక్షలోని తేదీలు మరియు దినములలో మార్పు లేమియు లేవు.

(ఉత్తర్వుతో)

కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

20-3-62

ప్రకటన

తాడేపల్లి తాలూకా, చెర్లోపల్లె గ్రామకరణం అళ్ళవర్తమయ్య కొమరుడు కోదండరామప్ప ఇందుమూలకముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:

కడపజిల్లా, ప్రొద్దుటూరు తాలూకా, పల్లవోలి గ్రామం సర్వే 9 నెంబరు జమీను సదరీ పల్లవోలి గ్రామం యల్లంరాజు కాలయ్య ఇతని భార్య కామాక్షమ్మ యీ ఇద్దరికి మితవాక్కుతో వీరి జీవితకాలమువరకు అనుభవించుకొనుటకుమాత్రమేయిచ్చబడియున్నది వీరిలో యల్లంరాజు కాలయ్య గతించినారు. ఇతని భార్య కామాక్షమ్మ మితవాక్కుతో అనుభవించుచున్నది వారి ఇద్దరి తదనంతరం సదరీజమీనును సర్వహక్కులతో నాకు చెందవలసియున్నది గాన సదరీ జమీనును సదరీ యల్లంరాజు కామాక్షమ్మ పరాధీనము చేయుటకు చట్టరీత్యా హక్కులేదు, గనుక యెవరేగాని ఆ మేరకు అయిన, విక్రయాలకుగాని, మునిగు తీసుకుగాని సదరీ జమీనును తీసుకొనవలెనని ఇందు మూలముగా యావన్మందికి తెలియపరచడమైనది. కరణం కోదండరామప్ప చెర్లోపల్లి. చెర్లోపల్లె పోస్టు. 9-3-62. తాడిపత్రి తాలూకా

కావలెను

ఆంధ్ర కేరళ మద్రాసు మరియు మైసూరు రాష్ట్రములలో జిల్లాల వారీగా సామాన్యము లైన ఇంజనీరింగ్ మరియుస్వదేశీయ తయారీ ఖుపపామగ్రులకు స్టాకిస్టులుగేవినియోగదారులు కావలెను వివరములకు వ్రాయండి బాక్సు నెం. 840 C o ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

మెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, కూళూరుపేట పంచాయతీలో పెయిడుసర్వెంటు క్వార్టర్సు రెండు నిర్మించుటకు ప్రతి ఒకటింటికి ఎస్టిమేటు మొత్తం రు. 10800 నిలువగల పనులు చేయుటకు టెండరువేసిన మెండర్లు 29-3-62 తేది పాయంత్రము 4 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారికి తీసుకొనబడును. ఆ రోజు జ 4-30 గంటలకు టెండరువేసిన మెండర్లు తెరువబడును. పనిరుపనులకు ప్రతి ఎస్టిమేటుకు 5% చొప్పున డిపాజిట్టుచేసి మెండరు పెట్టుకొనవచ్చును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

చిరమన పెంచలయ్య, కార్యనిర్వాహణాధికారి. కూళూరుపేట పంచాయతీ.

ఆరోగ్యము మరియు ఉత్సాహమునకు

హేమో-డ్రాక్సో మాల్ట్!

హేమో-డ్రాక్సో మాల్ట్ జీర్ణశక్తిని హెచ్చించి, ఆకలిని పుట్టించే ఒక టానిక్. అది మీ ఆరోగ్యమును బాగుచేసి శారీరకమైన మరియు మానసికమైన అలసటను పోగొట్టును.

హేమో-డ్రాక్సో మాల్ట్‌లో శక్తినిచ్చే అనేక లవణములు కలవు. అవి రక్తవర్ధకమైనవి కనుక వరములు పటుత్వమును ఉత్సాహం రాం కాలమున వాడబడుతున్న హేమో-డ్రాక్సో మాల్ట్ మిమ్మల్ని శక్తిఉత్సాహములతో ఉండేలా ఉంచుటలో సహకరిస్తుంది.

శ్రీరంగనాథ యాత్రా స్పెషల్

26-4-62 తేది జనతాక్యారేజి నెల్లూరు నుండి బయలుదేరును

75 రోజులు - సంపూర్ణ ఉత్తరదేశ

కాశి, బదరి, కేదారినాథ్, కాశ్మీరు, పంచద్వారకలు, సిమ్లా యాత్రలు

45 రోజులు స్పెషల్ ప్రోగ్రాం: కాశి-బదరి-కాశ్మీరుతో సహా

లే 29-4-62వ తేది స్పెషల్ టూరిస్టుక్యారేజి నెల్లూరునుండి బయలుదేరును

టూరిస్టు క్యారేజియందు వంటగది స్నానపుగదులు, విశాలమైన బల్లలు, సుఖముగా నిద్రించు సౌకర్యము వుండును

వివరములకు:— కె. కన్నయ్య, 21/352, దాడివారి వీధి, నెల్లూరు

SWAST K

సెంట్రల్ ఎక్సైస్ కలెక్టరేట్, మద్రాసు

వేలపు అమ్మకము

ఛాంపియన్‌స్పార్క్ ప్లగ్గులు, 70' క్లాత్ టేపులు, ఫౌంటన్ కలములు ఫౌంటన్ కలముల పాలీలు, అలాయిటికడు పాలీలు, ఫిల్మ్స్-ప్లేస్వాచి స్ట్రీపులు సైలాన్ బత్తాసులు, విటామిన్ బత్తాసులు, అర్టిఫిల్కు మరియు టెక్ స్టేయిల్సు కేరబన్ చీటప్యాపులు, ఎలక్ట్రిక్ స్విచ్చులు మరియు ఎలక్ట్రిక్ పాయింట్లు బాటిలు, తుపాకులు, ఆటోభాగములు, డీసెల్ ఫ్యూయల్ ఇంజక్షన్ బాటిల్సు మరియు ఇతర చిల్లరవస్తువులను కలెక్టరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైస్, నెం. 15 హోరింగ్ 5 రోడ్, చేట్ పేట్, మద్రాసు-31 వద్ద 1962 మార్చి 29 వ తేదీ మధ్యాహ్నము 2 గంటలు మొదలు రోజు బహిరంగ వేలములో అమ్మబడును. మరియు, మరియు ఇతర వివరములను పై ఆఫీసువద్ద నూపరిం టెండెంటు ఆఫ్ సెంట్రల్ ఎక్సైస్, ఎక్సైస్ ప్రివెంటివ్, వారినుండి పొందవచ్చును. DA 457(36)/61

ఏప్రిల్ 2నపాక్ పార్లమెంటుకు మేజరాప్తు అసెంబ్లీలకుఎన్నిక

కరాచీ, మార్చి 24. మాతృదేశాన్యాంగసారం పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీకి ఏప్రిల్ 2వ తేదీన, రాష్ట్ర అసెంబ్లీలకు మే 6వ ప్రధమంగా పరోక్షపు ఎన్నికలు జరుగుతవని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ అక్తార్ హుస్సేన్ నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

జాతీయ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మే 7వ, రాష్ట్ర అసెంబ్లీల ఎన్నికల ఫలితాలు మే 14వ, ప్రకటించబడుతవి.

మార్చి 1వ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ ప్రకటించిన మాతృదేశాన్యాంగం ప్రకారం జాతీయఅసెంబ్లీలో మొత్తం 150 మంది సభ్యులు వుంటారు. వీరు 75 మంది తూర్పు పాకిస్తాన్‌నుండి, తక్కిన 75 మంది పశ్చిమ పాకిస్తాన్‌నుండి 80 మేల మంది ప్రాతిపదిక ప్రజాస్వామ్య ప్రతినిధులచే (ఓటర్లు) ఎన్నుకోబడుతారు. వీరుగాక ఒక్కొక్క రాష్ట్రమునుండి ముగ్గురుచొప్పున 6 మంది మహిళలను జాతీయ అసెంబ్లీకి రాష్ట్ర అసెంబ్లీలకు మాతృదేశంగా ఎన్నికైన సభ్యులు ఎన్నుకుంటారు.

రాష్ట్ర అసెంబ్లీలో 150 మంది సాధారణ సభ్యులు, 5 మంది మహిళా సభ్యులు వుంటారు. ఈ మహిళా సభ్యులను రాష్ట్రఅసెంబ్లీ ఎన్నుకుంటుంది

ఏప్రిల్ 4వ తేదీన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవలసి

మధ్యప్రదేశ్ నాటకబృందం, మొన్న 20 వ తేదీన హైదరాబాద్ గాంధిభవన్ రంగస్థల మందిరంలో నాటకం ప్రదర్శించింది. రాష్ట్రసమాచార శాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ ప్రదర్శనోత్సవానికి అధ్యక్షత వహించారు.

రైలుపట్టాల ఉత్పత్తి

భిలాయ్ ఫ్యాక్టరీ సాధించిన అభివృద్ధి

కలకత్తా, మార్చి 24: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి చేయబలసిన రైలు పట్టాలను అనుకున్న కాలానికి ముందు కనే ఉత్పత్తి చేసింది.

మార్చి మాసాంతం లోపున ఉత్పత్తి చేయబలసిన 120000 టన్నుల రైలు పట్టాలను మార్చి 21 వ తేదీ ఉత్పత్తి చేసింది. మార్చి 22 వ తేదీవరకూ 120420 టన్నుల రైలు పట్టాలను భిలాయ్ కర్మాగారం తయారుచేసింది. ఇందు 89214 టన్నుల మొదటిరకం పట్టాలు, 31206 టన్నుల రెండవరకం పట్టాలు.

భిలాయ్ కర్మాగారం దుక్కి ఇనుము ఉత్పత్తిలో మంచి అభివృద్ధి సాధించింది. మార్చి నెలలో ఒక రోజున 8587 టన్నుల దుక్కి ఇనుము ఉత్పత్తి చేసి రోజువారీ ఉత్పత్తిలో రికార్డు సాధించింది.

మార్చి 20 వ తేదీన బ్లూమింగ్ మిల్లు ఒక షిఫ్టులో అత్యధికోత్పత్తి సాధించి రికార్డు సాధించింది.

'పత్రికల సర్క్యులేషన్ ప్రకారం ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలి'

లోక్‌సభ అంచనాల సంఘం సూచన: బెంగాలీ తమిళపత్రికల రేట్లు హెచ్చు

న్యూఢిల్లీ, మార్చి 24: ప్రభుత్వానికి ఆమోదయోగ్యమైన వార్తా పత్రికల సర్క్యులేషన్‌ను అనుసరించి ప్రభుత్వ ప్రకటనలు పంపించాలని లోక్‌సభ అంచనాల సంఘం నేడు సూచించింది.

రేడియో సమాచారమంత్రిత్వశాఖపై లోక్‌సభ అంచనాలసంఘం నేడొక నివేదిక సమర్పిస్తూ, భాషలవారీగా పత్రికల సర్క్యులేషన్ వివరాలు న్యూఢిల్లీలో నివారాపత్రికల రిజిస్ట్రారు వద్ద నిర్దిష్టంగా వుంటాయి గనుక సర్క్యులేషన్‌నుబట్టి ప్రకటనలు యివ్వడమనే మాత్రాన్ని ఆచరణలో పెట్టడం పెద్ద కష్టంతో కూడుకున్న కార్యంకాదని తెలియజేసింది. పత్రికలు చదివే పాఠకుల దృక్పథాన్ని అనుసరించి ప్రకటనల రూపొందించడం అవలంబించాలని, దేశ భాషల పత్రికల విషయంలో ఇది సులభ సాధ్యమని నివేదికలో విపులీకరించారు.

ఇతర దేశ భాషా పత్రికలకన్నా బెంగాలీ, తమిళ పత్రికలలో ప్రకటనల రేట్లు చాలా హెచ్చుగా వున్నాయని, కావున పత్రికల సర్క్యులేషన్‌కు, ప్రకటనల రేట్లకు దగ్గిర సంబంధముండాలని, ప్రకటనల ప్రచారశాఖ డైరెక్టరు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని, ప్రభుత్వ ప్రకటనలకు రేట్లు నిర్ణయించాలని నివేదికలో సూచించారు.

ప్రకటనల బిల్లులు చెల్లించడంలో జాప్యం చేస్తూంటారు, ఈ బిల్లులు చెల్లించడానికి కొంత కాలాన్ని నిర్ణయించుకోవాలని, తెలిపారు. ప్రకటనల రేట్లు నిర్ణయించడానికి, బిల్లులు చెల్లించడంలో జాప్యం తొలగించడానికి ప్రభుత్వశాఖ ప్రతినిధులతోను పత్రికల ప్రతినిధులతోను కొన్నిసలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రభుత్వ ప్రకటనలు పత్రికల సర్క్యులేషన్ ప్రకారం యివ్వక, ఆయా పత్రికల అభిప్రాయాల ననుసరించి యిస్తున్నారని, అంతేగాక పెద్ద వార్తాపత్రికలపై ప్రకటనల శాఖవారు అభిమానం చూపుతున్నారని, చిన్న పత్రికలపై చిన్న చూపు చూస్తున్నారని వివిధ పత్రికాసంస్థలు ఆరోపిస్తున్నాయని నివేదికలో పేర్కొన్నారు.

ముంతిత్వశాఖ ప్రతినిధి ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వ ప్రకటనలు యివ్వడానికి పత్రికల రాజకీయ సంబంధాలతో పని లేదని. అయితే జీతమేమందిస్యా మతి ఉద్రేకాలను పురిగొల్పుతూ అసభ్య రచనలతో పాఠకుల ప్రమాణాలను అతి తక్కువగా పడుచుకునే పత్రికలకు మాత్రం ప్రకటనలు యివ్వడంలేదని చెప్పారు.

పాఠకుల దృక్పథాలను తెలుసుకోడానికి ప్రకటనలశాఖవారు ఒక సర్వే తీసుకోవాలని నివేదికలో సూచించారు.

బొగ్గుగని కప్పుకూలి 5 గురు మృతి

అనన్‌సోల్ వద్ద దుర్ఘటన

కలకత్తా, మార్చి 24: ఈ మధ్యాహ్నం, అనన్‌సోల్ వద్ద గల ఒక బొగ్గుగని పైకప్పు కూలిపోయినప్పుడు అయిదుగురు కార్మికులు మరణించి ఉండవచ్చునని యిక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఈ ప్రమాదం జరిగిన వెంటనే కొందరు ఆగలిలోపలికి వెళ్లి గాలించినట్లు అయితే ఆశవాళ్లు ఒక్కటి గూడా యింతవరకు పొడగట్టలేదట్లు తెలిసింది.

అస్సాం రాష్ట్రంలో ప్రతి 44 చేల జనాభాకు ఒక బొప్పన వర్షాలను సమర్థవంతంగా ఎదుర్కొన్న పక్షం జయప్రదమైనట్టు డిబ్రుఘర్ వార్త.

అమెరికను 'సర్కారమా' చిత్రం

గవర్నరుచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మద్రాసు, మార్చి 25: ప్రపంచ ప్రఖ్యాతి వాల్ డిస్నీ 1956 ఇంకా లో సృష్టించిన పదకొండు తెరల, మూడు పందలఅరల డిగ్రీల 'సర్కారమా' సినీమా ప్రదర్శనలను మద్రాసుగవర్నరు శ్రీ పేథీ విన్న పాయంకాలం స్థానిక కాంగ్రెసు మైదానంలో ప్రారంభోత్సవం చేశారు. డిస్నీ 1957 లో నిర్మించిన 'ఇరవై రెండు నిమిషాల్లో అమెరికా పర్యటన'ను ప్రత్యేకంగా నిర్మించిన 'జియోడెస్క్ డోమ్' (అర్ధగోళం బోర్లించినట్లుండే) థియేటర్‌లో ఆరు వారాలపాటు మద్రాసు పౌరులకు అరగంటకొకసారి ప్రతిదినమూ, మంగళ వారాలుతప్ప యీ ప్రదర్శనలను చూడవచ్చుకుంటుంది.

"అమితవేగంతో పురోగమనం పొందిన్న అమెరికను పురోభివృద్ధి వేగం యీ సినిమా గతిలో ప్రతిఫలిస్తున్నదని" అంతపెద్ద అమెరికా యింతకొంచెం సేపులో గమనించే అవకాశం కలగడం గమనార్హమని" శ్రీ పేథీ ఈ సర్కారమాను ప్రారంభిస్తూ ప్రశంసించారు. ఆయన అమెరికను పరాయి సంపత్తి పట్ల, శ్రీమతి కెనడీ పర్యటన పట్ల తమ హర్షం వెలిబుచ్చి, శ్రీ కెనడీకూడా భారతి సందర్శనార్థం త్వరలో కొండి వచ్చి ఉభయ ప్రజలమధ్యగల మైత్రిని ప్రగాఢం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. అంతకుపూర్వం శ్రీ థామస్ డబ్ల్యూ. సైమన్సుగవర్నరుకు స్వాగతం చెప్పి 'అనేక పాంస్కృతిక ప్రదర్శనలతోపాటు యీ అద్భుత చలన చిత్రంకూడా యిరు దేశాల ప్రజలను మరింత సన్నిహితం చేయడానికి తోడ్పడ్డాయి'మని చెప్పారు.

"సర్కారమా" సినీమాకు సమాంతర విదదుగుల వ్యాసార్థంగల వృత్తపరిధి పై అర్ధగోళాకార ప్రదర్శనశాలలో 11 తెరలను ఏర్పరిచారు. ప్రేక్షకుని చుట్టూరా 'తెర' వుంటుంది. ఈ పదకొండు తెరలమీద ఒకసారి 11 ప్రొజెక్టర్‌లతో సినీమా వేస్తారు. దీనిని పర్యటన అనడంకంటే "పరిభ్రమణ చిత్రం" అనడం బాగుంటుంది. ఇరవై నిమిషాల్లో అమెరికా న్యూయార్కు మొదలు పశ్చిమతీరం సాన్‌ఫ్రాన్సిస్కో దాకా, ప్రేక్షకుడిచుట్టూ, పరిభ్రమణ పథేన సినీమాను 11 'కెమారా'లలో తియ్యవచ్చి వుంటుంది. ప్రేక్షకులు మధ్యలో నిలుబడి ఎటుపడితే అటు యీ పరిభ్రమణచిత్రాన్ని చూడవచ్చును. ఆరంభంలో గవర్నరు "యిది చూస్తే కాస్త కళ్లూ బైళ్లూ తిరగొచ్చు వేపాం" అని హెచ్చరించారు గాని ప్రేక్షకులు "కాంచెంసేపులోనే అమెరికాఅంతా కళ్లు పరిభ్రమింపచ్చి వచ్చిందని" భ్రమిస్తున్నారు. ఈ థియేటర్ పర్యటన చేసే సరికొన్ని ముఖ్యనగరాల్లో హైదరాబాద్, లేదు.

"నెహ్రూ సహాయం, దైవకృపవల్ల దాస్యవిముక్తి పొందాం"

పోర్చుగల్ రాక్షసపరిపాలన కష్టాలు వివరిస్తూ సమితి కార్యదర్శికి గోవన్ల విజ్ఞప్తి

పాండిచేరి, మార్చి 25:

"ఒక్క మనిషి, భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సహాయంతో ఘోరమైన దాస్యబాధనుండి మమ్ములను విముక్తుల చేయడంద్వారా దైవము మాపై చల్లని చూపు చూచాడు" అని వేయిమందికిపైగా గోవా ప్రజలు ఐక్యరాజ్యసమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ ఊథాంట్‌కు అందజేసిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

అన్ని వర్గాలకు చెందిన హిందువులు, క్రైస్తవులు, ముస్లింలు ఈ విజ్ఞాపన పత్రంలో సంతకాలు చేశారు. 400 ఏండ్లు క్రూరమైన పోర్చుగీసు ప్రభుత్వముక్రింద పలిగిన తరువాత స్వేచ్ఛా పౌరులుగా అయినందుకు గోవా ప్రజలు తమ సంతోషాన్ని వెల్లడించారు.

విజ్ఞాపనలో యింకా యిలా వుంది: 'ఒక్కమనిషి సహాయంతో దేవుడు మమ్ములను ఘోరపరతంత్రుండి విముక్తులగావించడంద్వారా మాపై కరుణామాపారంటే మీరు నమ్మండి. గోవాలో భారతిచర్యను ఎక్కువ దేశాలు బలపరిచినా, కొన్ని దేశాలు భారతి చర్యను అంగీకరించలేదని తెలియడం ఆశ్చర్యంగా వుంది. గత 14 ఏండ్లుగా గోవా సమస్య పరిష్కారంకాకుండా వున్న విషయం తెలిసినదే. గత 14 ఏండ్లలో ఎంతకృషి చేసినా, సంప్రతింపులుజరిపినా, పోర్చుగల్ పరిష్కరించని, అంగీకరింపరాని వాదనలుచేశారు. గోవా సమస్యా పరిష్కారాన్ని తప్పించేందుకే చూపింది. భారత గత్యంతరంలేక సాయుధచర్యతో మాకు విముక్తి కలిగించడం ద్వారానే గోవా సమస్యను పరిష్కరించే పరిస్థితులను పోర్చుగల్ తెచ్చిపెట్టింది. పోర్చుగీసు ప్రభుత్వం దృష్టిలో గోవనులు అనర్హులు. తగిన విద్యార్హతలు వున్నప్పటికీ "గోవనుడు" ఒక కాళాధికారికాని లేక డైరెక్టరుకాని కాజాలడు. ఎక్కువగా చదువుకున్నా ఒక సహాధికారి 'సైట్' చిరుదు పొందలేక 'వికారి' గా మిగిలిపోయాడు. కావనపథి పరిషత్తులో మా ప్రతినిధులు నామమాత్రులే. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమైనా మాట్లాడదలచినా మాట్లాడలేకుండా వుంటే వారు, ఎన్నికలు పట్టి బూటకము. ప్రభుత్వ పక్షం అభ్యర్థులే ఎన్నికయ్యారు. గోవా ఒక రాష్ట్రమని, పోర్చుగల్ భాగమని, గోవా ప్రజలు పోర్చుగల్ పౌరులెంతో, తామూ అంతేనని పోర్చుగీసుప్రభుత్వము ఎప్పుడూ ప్రకటిస్తుంటే.

అలాంటప్పుడుపోర్చుగీసుప్రభుత్వము తమదైన ఈ రాష్ట్రాన్ని ఎందుకు ధ్వంసం చేయదలచాలి? తమ ప్రజలైన గోవాప్రజలను ఎందుకు బాధితము చేయదలచాలి? పోర్చుగల్ పుర్జీలమ గోవాక్షేమమే కల్గితరువాత స్పష్టంగా తెలిసింది. గోవాలో కొన్ని బందల బాంబులు, యితర ప్రేలుడు పదార్థాలను పోర్చుగీసుప్రభుత్వం పాటించింది సెయింట్ ఫ్రాన్సిస్ క్సేవియర్ దేహమైనా గోవాను ఎంతగా బాధనము జేయాలని పాలకార్ ప్రభుత్వం దలచిందో? తమ ధూర్తాన్ని సర్వబాధితము చేసి, తమ ప్రజలను ధ్వంసం చేసే ప్రభుత్వ మేదైనా వుందా? భారత సేనలు గోవా సరిహద్దుకు దూరంలో వున్నవని, గోవా రక్షణభాధ్యతను పోర్చుగీసు సైన్యానికి అప్పజెప్పారని తెలిసినప్పుడు గోవాప్రజలు భారత పతాకాలను ఎగురవేస్తూ, 'జై హింద్' అనే నినాదాలుచేస్తూ తమ యిండ్లలో నుండి బయటికి వచ్చారు. పోర్చుగీసు ప్రభుత్వం క్రూరత్వాన్ని కూడా లెక్కించలేదు. అమరుడైనదినమే భారతి సైన్యము గోవాలో ప్రవేశించింది దాస్యవిముక్తి పొందినందుకు గోవా ప్రజలను అభినందించించింది సుఖశాంతు లంతేట్లు చూస్తామని హామీ యిచ్చింది."

అదృశ్యమైన అమెరికా విమానం

107 మంది ప్రయాణికులు మరణించినట్లే

మనీలా, మార్చి 24: గతవారం సుబాక్‌నుండి కొత్త విమాన స్థానానికి బయలుదేరి దారిలో అదృశ్యమైన అమెరికన్ మూవర్ కార్పొరేషన్ విమానంలోని 107 మంది మరణించి వుంటారని నిశ్చయించి వారిపై ఆశలు వదులుకున్నారు.

ఈ విమానంలోకు వారంరోజుల అమార్నిలో విమానాలు కొనలు గాలించటం జరిగింది. 152 పార్లు గాలింపు జరిగినా మాయమైన విమానానికి సంబంధించిన ఏ సమాచారమూ అందకపోవటంతో గాలింపు నిలుపమని కొత్త విమానస్థావరంలోని అమెరికన్ సైనిక దళ కమాండర్ ఆదేశించారు.

అయినా ఈ ప్రాంతంలో సంచరించే నౌకలు, విమానాలు మాయమైన విమానంలోని వారికొరకు జాగ్రత్తగా చూడాలని ఆయన అర్థించారు.

స్త్రీలపట్ల వివక్షత తొలగించాలి

తీర్మానానికి సమితి ఆమోదం

సమితికార్యాలయం(న్యూయార్క్), మార్చి 24: స్త్రీలపట్ల ప్రదర్శిస్తున్న వివక్షతను రూపు మట్టించటానికి ప్రపంచవ్యాప్తంగా చర్య తీసుకోవాలనే ఒక తీర్మానాన్ని సమితి ఆమోదించింది.

అంతర్జాతీయ కార్మికసంస్థ కాలాక్రమేణ చేసిన పదస్సు మార్పులను పూర్తిగా అమలు జరుపాలనికూడా సమితికోరింది

పూర్వు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిస్థితి దర్శనమరించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమైన ఒక పువ్వుపేరున్నూ, మీరు వ్రాయగల తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితి చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ అగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని శేషములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మాకు వారీగా వ్రాసి రు. 1.25 న.పైసలకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఖర్చులు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా పుణ్యయోగాల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములకు మా పూర్వీపైన పంపబడును. మేము పంపిన జాగర్లా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt Dev Dutt Shastri Raj Jyothish (AP-3) JULLUNDUR CITY

శేఖర్ జ్యూలర్స్

బంగారు వజ్రముల పెట్టు ఆభరణములు మరియు వగిసి పని గల పెండి సామానులకు సమ్మతమైన షాపు

39, నేతాజీ సుబాస్‌చంద్రబోస్ రోడ్, మద్రాసు 1.

ఫోన్: 32198

మూసివేసిన వగలను అమ్ముటకు వచ్చినపుడు మా కంపెనీ బిల్లులతో వచ్చినయెడల ఆ రోజు మార్కెటు సరవరి రేటు ప్రకారము మేము తీసుకొందుము

—L R. Swam



స్టైలో

వాటర్ ప్రూఫ్

సెంటర్ సెకండ్ వాచీ

ఫ్లాట్ షేప్

స్టీల్ రు. 150

రోల్డుగోల్డు రు. 160

గనీ & సన్సు

మద్రాసు - బెంగుళూరు

రూర్కెలా ఫ్యాక్టరీ మున్ముందు లాభసాటిగా పనిచేస్తుంది

ఆరంభంలో కొన్ని ఇబ్బందులు తప్పవని జర్మన్ ప్రవీణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 24: అసంతృప్తికరంగా పనిచేస్తున్న రూర్కెలా ఉక్కు కర్మాగారాన్ని పరిశీలించటానికి పశ్చిమ జర్మనీనుండి ఇక్కడికివచ్చిన 6 గురు నిపుణుల బృందం ఇనుము ఉక్కు శాఖల కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. వాంచూను నేడు కలుసుకున్నారు.

రూర్కెలా కర్మాగారం ఉత్పత్తి లక్ష్యాన్ని ఇంకా అందుకోలేకపోయి ఉంది.

'అతి క్లిష్టమైన యంత్రాంగంగల ఇలాంటి కర్మాగారాలు ప్రారంభించిన మొదటికాలంలో ఇబ్బందులు ఏర్పడటం సహజం. అయితే కర్మాగారనిర్వహణకు తగినంత హుంతేతిక సిబ్బందిలభించిన మీదట కర్మాగారం లాభకరమైనదిగానూ, అధికోత్పత్తికరంగానూ పనిచేయగలదని జర్మన్ నిపుణులు భావిస్తున్నారు' అని నేడు విలువడిన అధికారప్రకటన వెల్లడించింది

రూర్కెలా కర్మాగార విషయంలో తాము ప్రకటించిన అభిప్రాయాలను కొన్ని పత్రికలు పొరపాటుగా అన్వయించి భారతీయ అధికారులపై నింద వేసినందుకు జర్మన్ నిపుణుల బృందం నేడు శ్రీ వాంచూను కలుసుకున్నపుడు తన ఆందోళనను వెల్లడించింది.

జర్మన్ అర్థికమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ డబ్ల్యు. సోల్ పీస్ ఈ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు.

రూర్కెలా ఉక్కుకర్మాగారం జర్మనీలోని తాజా అభివృద్ధితో పోల్చదగినదని జర్మన్ నిపుణుల అభిప్రాయపడ్డారు. రూర్కెలా కర్మాగారం ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవటానికి చేసే ప్రయత్నాలతో తాము సహకరించగలమనీ, భారత తృతీయ ప్రణాళికలో రూర్కెలా కర్మాగారం తన పాత్ర నిర్వహించేందుకు భారత్-జర్మనీ సహకారాన్ని తీవ్రతరంచేయాలనీ ఈ ప్రతినిధి బృందం అభిప్రాయపడింది.

క్రాంప్టన్ సీలింగు పంఖా అమర్చుకాని, మీరు మీ విద్యుచ్ఛక్తి ఖర్చులో ప్రతి-మూడు రూపాయలలో ఒకరూపాయి పొదుపు చేసుకొనవచ్చును



శేవలం తరను చూసి పంఖా పనక అనుకొనరాదు పొరపాటు. పంఖాయొక్క అసలు తర. దాని ఉపయోగము అది ఎంత విద్యుచ్ఛక్తిని ఖర్చు చేస్తుంది అనే అంశంపై ఆధారపడుతుంది ■ క్రాంప్టన్ పంఖాలలో అన్నింటికన్నా పెద్ద పంఖాను పూర్తి స్పీడుతో గంటలు ఎడ తెరవు లేకుండా తిప్పినా ఒక యూనిట్ కంటె కాస్త హెచ్చు విద్యుచ్ఛక్తి ఖర్చవుతుంది. ఇతర పంఖాలతో పోల్చి చూస్తే అది చాలాతక్కువ. విద్యుచ్ఛక్తి బిల్లులపై జరిగే ఈ పొదుపు గురించి ఆలోచించండి. ఈ పొదుపు కొద్ది సంవత్సరాలలోనే పంఖా అసలు ఖరీదునే అధిగమిస్తుంది ■ ఇంకా ఈ పొదుపు ఎలా సాధ్య పడింది? పంఖాయొక్క కొత్త రూపం! ఇరువైపు లోహాలతో తయారయ్యే ఇతర పంఖాలతో పోల్చి చూస్తే కొత్త డిజైనుగల ఎల్యూమినియంతో చేసిన ఈ క్రాంప్టన్ పంఖా బలంగానూ, తేలికగానూ వుంటుంది ఇది తేలికగా వుంటంమూలంగానే దీనికి విద్యుచ్ఛక్తి తక్కువ ఖర్చు అవుతుంది మరింత బాగాపనిచేయడం, క్రాంప్టన్ పంఖాలో విశేషం ఏమంటే, ఇది ప్రతి ఒక్క యూనిట్ విద్యుచ్ఛక్తితోనూ, అన్నింటికంటే హెచ్చుగా పనిచేస్తుంది ఉత్కృష్టమైన మంచి మోటారు! కొత్త సాంకేతిక విజ్ఞానంతో తయారు చేసిన ఈ క్రాంప్టన్ పంఖా ఎటువంటి శబ్దమూ చేయకుండా, చక్కగా నడుస్తుంది. దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం కూడా లేదు. దీని మీద విద్యుచ్ఛక్తి కూడా వ్యర్థంగా ఖర్చు కాదు — మీ ధనంకూడా వ్యర్థంగా వ్యయం కాదు ■ గత 88 సంవత్సరాలలో క్రాంప్టన్ పార్కిన్‌సన్ సీలింగు పంఖాల డిజైనులలో అనేక అభివృద్ధులు సాధించింది. పరిశీలనైతే తేగలిగారే గాని — ఎవరూ — క్రాంప్టన్ పంఖాతో సరిసమానమైన వాటిని చేయలేకపోయారు.

ది క్రాంప్టన్ ఇంజినీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

హెడ్ ఆఫీసు: సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1

బ్రాంచీలు బెంగుళూరు - కోయంబత్తూరు - మధురై - సికింద్రాబాదు - విజయవాడ

తిరుపతి

[తెలుగులో వార్తలు: ఉ: 7; సా: 1-50; రా: 7, ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; రా: 6; రా: 9]

మంగళవారం, మార్చి 27

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 విజయవాడలో 8-15 హిం. వా. 8-30 వై. సత్యనారాయణ్ సితార్.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 సంగ సంగీత్ వాణీ భట్టాచార్య 1-15 యోగాసాయి ఖయాల్ 1-30 వాద్యగోష్ఠి 2-00 విలే 2-10 ఉ. వా. 2-20 చిలకే 2-30 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 హిందీ పాటలు (విజయవాడనుండి రిలే) 6-30 పగలే వెన్నెల 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 సుగమ సంగీత్ 7-40 రేడియో వారా హిందీ 7-55 విరామ సంగీతం 8-00 గురుదేవ్ శేషం స్మరణ్ ప్రసంగం హిందీ 8-10 విరామ సంగీతం 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతం 8-30 బుర్రి లక్ష్మీనాయుడు 8-55 ఢిల్లీనుండి రిలే 9-15 ఉ. వా. 9-30 వై. సత్యనారాయణ్ సితార్ 9-45 శ్రీ. ఎస్. పేగ్, తుంబీ దాదా 10-00 వై. సత్యనారాయణ్ సితార్ 10-15 యోగాసాయి: ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ బలె

(49.02 మీటర్లు)

6-00 ఎ బలె

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ బలె 2-00 ఎస్. ఎస్. సుందరం వేణువు 2-30 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ బలె 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 ఎ బలె 8-00 ఎస్. ఎస్. సుందరం: వేణువు 8-15 ఎ బలె 9-15 బుర్రి లక్ష్మీనాయుడు 9-30 హరికథ (విజయవాడనుండి రిలే) 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 భక్తి రంజని: కత్యాలు 6-55 ప్రసార తరంగిణి 7-15 సంగీతశిక్షణ 7-30 మాడభూషి రామలక్ష్మీ రంగనాథ్: వీణ 8-15 హిం. వా. 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదునుండి రిలే) 1-00 పేరం పం స్త్రీల కార్యక్రమం 1-30 లలిత సంగీతం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 హిందీ పాటలు 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-45 రేడియో వారా హిందీ (హైదరాబాదునుండి రిలే) 8-00 మాడభూషి రామలక్ష్మి: రంగనాథ్ వీణ 8-30 ఉభయకుశలోపరి-శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-45 ఫిల్మ్ సంగీతం 9-15 శ్రీ శ్రీయ సంగీతం 9-30 హరికథ గుడిపాటి శ్రీరామమూర్తి భాగవతర్ 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడిల్ గళ 7-00 వాద్యగోష్ఠి 7-10 చేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 శ. వా. 7-30 ఆర్. వెంకట రామన్: వయొలిన్ 8-00 మధురగీతం.

మ॥ 1.00 కదంబం 1-15 వాద్యగోష్ఠి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 శ. వా. 2-10 వృత్తి విద్యా శిక్షణ (తమిళం) 2-30 వాతావరణ సూచన.

సా॥ 5-30 జి. పి. ఎస్. కృష్ణమూర్తి 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 శ. వా. 7-30 చిత్రగానం 7-45 తిరుచ్చిబలె 9-00 సంగీతమాల 9-15 రాజా దిలీప్ దిలీప్ 9-30 ఢిల్లీనుండి రిలే 10-00 వరుణం తుర్కగళ్: కోడర్ కథ్ గళ్ ప్రసంగం (తమిళం) 10-10 అమర భారతి మూగకైన్ కార్యక్రమం (సంస్కృతం) 10-40 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.8, 49.80 మీటర్లు)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ బలె, 7-15 సంగీతమంజరి, 7-30 ఎ బలె.

(211.8, 41.82 మీటర్లు)

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం (తమిళం), 1.00 ఎ బలె, 1.40 గీత మంజరి, 2-00 మధురగీతం, 2-10 ఎ బలె.

(211.8, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6.05 ఎ బలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 మంగళం రామమూర్తి, 7-15 వేణువు కారికెట్: నిలయ విద్వాంసులు, 7-30 ఇళయిల్ తట్టు మంత్యాగరాజ ప్రసంగం (తమిళం), 7-45 ఎ బలె 9-15 ఇతువరే పంగు: నాటిక (తమిళం), 9-30 వమ్మ వ బంటు (తెలుగు), 10-30 ప్రసార సమాప్తి.

సిల్వార్ పోలీసు కాల్పులపై దర్యాప్తు

మే 12 వ తేదీన నివేదిక సమర్పిస్తామనిన్యాయమూర్తి వెల్లడి

సిల్చార్, మార్చి 24: గత సంవత్సరం మే 1 వ తేదీన సిల్చార్‌లో జరిగిన పోలీసు కాల్పుల విషయం దర్యాప్తు చేస్తున్న అస్సాం ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాల్ మెహరోత్రా నేడు తమ నివేదికను మే 12 వ తేదీకి సమర్పించగలమని తెలియచేశారు.

సిల్చార్ రైల్వేస్టేషన్‌వద్ద జరిగిన పోలీసు కాల్పులలో ఒక బాలికతో సహా 11 మంది మరణించారు. దాదాపు 100 మందికి తీవ్రగాయాలు తగిలాయి.

ఏకసభ్య కమీషన్‌గా వ్యవహరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి సిల్చార్ రైల్వేస్టేషన్, బదర్‌పూర్, కరీంగంజ్ మున్నగు ప్రాంతాలను సందర్శించారు.

రూర్కెలా ఫ్యాక్టరీ మున్ముందు లాభసాటిగా పనిచేస్తుంది

ఆరంభంలో కొన్ని ఇబ్బందులు తప్పవని జర్మన్ ప్రవీణుల అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 24: అసంతృప్తికరంగా పనిచేస్తున్న రూర్కెలా ఉక్కు కర్మాగారాన్ని పరిశీలించటానికి పశ్చిమ జర్మనీనుండి ఇక్కడికివచ్చిన 6 గురు నిపుణుల బృందం ఇనుము ఉక్కు శాఖల కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. వాంచూను నేడు కలుసుకున్నారు.

రూర్కెలా కర్మాగారం ఉత్పత్తి లక్ష్యాన్ని ఇంకా అందుకోలేకపోయి ఉంది.

'అతి క్లిష్టమైన యంత్రాంగంగల ఇలాంటి కర్మాగారాలు ప్రారంభించిన మొదటికాలంలో ఇబ్బందులు ఏర్పడటం సహజం. అయితే కర్మాగారనిర్వహణకు తగినంత హుంతేతిక సిబ్బందిలభించిన మీదట కర్మాగారం లాభకరమైనదిగానూ, అధికోత్పత్తికరంగానూ పనిచేయగలదని జర్మన్ నిపుణులు భావిస్తున్నారు' అని నేడు విలువడిన అధికారప్రకటన వెల్లడించింది

రూర్కెలా కర్మాగార విషయంలో తాము ప్రకటించిన అభిప్రాయాలను కొన్ని పత్రికలు పొరపాటుగా అన్వయించి భారతీయ అధికారులపై నింద వేసినందుకు జర్మన్ నిపుణుల బృందం నేడు శ్రీ వాంచూను కలుసుకున్నపుడు తన ఆందోళనను వెల్లడించింది.

జర్మన్ అర్థికమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ డబ్ల్యు. సోల్ పీస్ ఈ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు.